
ఆంధ్రజ్యోతి
ANDHRAJYOTHY
5

కృష్ణా జిల్లా వార్తలు
ఆదివారం 26 అక్టోబరు 2025





చోడవరంలోని పుట్ట వద్ద భక్తుల రద్దీ (ఇన్‌సెట్‌లో) మోపిదేవి ఆలయంలో భక్తులు

ఘనంగా నాగుల చవితి

నాగుల చవితి వేడుకలు శనివారం జిల్లావ్యాప్తంగా ఘనంగా జరిగాయి. మోపిదేవిలోని సుబ్బారాయుడి ఆలయంతో పాటు చోడవరంలోని నాగేంద్రస్వామి గుడికి భక్తులు పోటెత్తారు. అలాగే, యనమలకుదురులోని శివాలయం, ఇంద్రకీలాద్రిపై సుబ్రహ్మణ్యేశ్వరస్వామి ఆలయంలోనూ చవితి వేడుకలు ఘనంగా జరిగాయి. భక్తులు వేకువజామునే తరలివచ్చి పుట్టలో పాలు పోసి మొక్కులు చెల్లించుకున్నారు. 6

మొంథా ముప్పు

జిల్లాపై తుఫాను ప్రభావం

27, 28, 29 తేదీల్లో అతి భారీ వర్షాలు, ఈదురుగాలులు

- 28న మచిలీపట్నం-కాకినాడ మధ్య తీరం దాటే అవకాశం
- జిల్లాలోని అన్ని విద్యాసంస్థలకు మూడు రోజుల సెలవులు
- వసతి గృహాల్లోని విద్యార్థులను ఇళ్లకు పంపే ఏర్పాట్లు
- కలెక్టరేట్, తహసీల్దార్ కార్యాలయాల్లో కంట్రోల్ రూమ్‌ల ఏర్పాటు
- అధికారులు నిరంతరం అప్రమత్తంగా ఉండాలి : కలెక్టర్
- మచిలీపట్నంలో అధికారులతో సమావేశం, కీలక సూచనలు



అధికారుల సమావేశంలో మాట్లాడుతున్న కలెక్టర్ బాలాజీ, చిత్రంలో జేసీ నవీన్ తదితరులు

మొంథా తుఫాను ముంచుకొస్తోంది. దీని ప్రభావానికి ఈనెల 27, 28, 29 తేదీల్లో భారీ వర్షాలతో పాటు ఈదురుగాలులు కూడా వీస్తాయని, 28న మచిలీపట్నం-కాకినాడ మధ్య తీరం దాటుతుందని వాతావరణ శాఖ అంచనా వేయడంతో అధికార యంత్రాంగం అప్రమత్తమైంది. మూడు రోజుల పాటు పాఠశాలలకు సెలవు ప్రకటించడంతో పాటు వసతి గృహాల్లోని పిల్లలను స్వస్థలాలకు పంపిస్తున్నారు. తుఫానును ఎదుర్కొనేందుకు అప్రమత్తంగా ఉండాలని కలెక్టర్ బాలాజీ శనివారం అధికారులతో ప్రత్యేక సమావేశం ఏర్పాటుచేసి సూచనలు చేశారు.

ఆంధ్రజ్యోతి-మచిలీపట్నం : మొంథా తుఫాన్ ముప్పు పొంచి ఉంది. బంగాళాఖాతంలో ఏర్పడిన అల్పపీడనం శనివారం నాటికి వాయుగుండంగా మారింది. గంటకు 7 కిలోమీటర్ల వేగంతో వాయుగుండం కదులుతోందని వాతావరణ శాఖ తెలిపింది. ఆదివారం నాటికి తీవ్రంగా మారుతుందని, 27వ తేదీ నాటికి తుఫానుగా, ఆ తర్వాత తీవ్ర తుఫానుగా మారుతుందని వాతావరణ శాఖ హెచ్చరించింది. ఈ ప్రభావంతో కోస్తాతీరం వెంబడి 27, 28, 29 తేదీల్లో అతి భారీవర్షాలు కురుస్తాయని తెలిపింది. 27న గంటకు 70 నుంచి 90 కిలోమీటర్ల వేగంతో, 28న గంటకు 90 నుంచి 100 కిలోమీటర్ల వేగంతో గాలులు వీస్తాయని హెచ్చరించింది. 28న మచిలీపట్నం-కాకినాడ మధ్య తీరం దాటుతుందని అంచనా వేసిన ఈ తుఫానుకు మొంథాగా నామకరణం చేశారు.

జిల్లా వర్షపాతం ఇలా..



తుఫాను గమనాన్ని సూచిస్తూ వాతావరణ శాఖ విడుదల చేసిన చిత్రం

జిల్లాలో శనివారం ఉదయం 8.30 గంటల వరకు మోపిదేవిలో అత్యధికంగా 50.4 మిల్లీమీటర్లు, అత్యల్పంగా గన్నవరంలో 3.4 మిల్లీమీటర్ల వర్షం కురిసింది. సగటు 20.9 మిల్లీమీటర్లుగా నమోదైంది. మచిలీపట్నంలో 48.2, అవనిగడ్డలో 45.2, పెనమలూరులో 31.6 మిల్లీమీటర్ల వర్షపాతం నమోదైంది.

విద్యాసంస్థలకు సెలవులు

తుఫాను హెచ్చరికల నేపథ్యంలో జిల్లాలోని అన్ని విద్యాసంస్థలకు ఈనెల 27 నుంచి 29వ తేదీ వరకు కలెక్టర్ బాలాజీ సెలవు ప్రకటించారు. 26వ తేదీ సాయంత్రం నుంచి సంక్షేమ వసతి గృహాల్లోని పిల్లలను వారి స్వగృహాలకు పంపాలని కూడా ఆదేశించారు. డీఈవో, సాంఘిక సంక్షేమ, బీసీ సంక్షేమ, గిరిజన సంక్షేమ శాఖల అధికారులు పిల్లలను ఇంటికి పంపే ఏర్పాట్లు చేయాలని సూచించారు.

సమష్టిగా ఎదుర్కొందాం..

తుఫాను హెచ్చరికల నేపథ్యంలో జిల్లా యంత్రాంగం అప్రమత్తంగా ఉండాలని కలెక్టర్ బాలాజీ అధికారులను ఆదేశించారు. కలెక్టరేట్‌లోని సమావేశపు హాలులో శనివారం ఆయన సమావేశం నిర్వహించారు. తుఫాను ప్రభావంతో జిల్లాలో అతిభారీ వర్షాలు కురుస్తాయని హెచ్చరికలు జారీ మిగతా 6లో..

రాచమార్గానికి రయ్యిరయ్యిన..

సీడ్ యాక్సెస్ రోడ్డు ఫేజ్-3 పనులకు టెండర్లు

- రూ.511.84 కోట్లతో ఆరు వరసల ఎలివేటెడ్ కారిడార్
- ఉండవల్లి పంపింగ్ హౌస్-మణిపాల్ హాస్పిటల్ వరకు
- ఇప్పటికే మొదలైన ఫేజ్-2 పనులు

(ఆంధ్రజ్యోతి, విజయవాడ) : అమరావతికి రాచమార్గంగా ఉన్న సీడ్ యాక్సెస్ రోడ్డు (ఈ3)ను అభివృద్ధి చేసేందుకు అమరావతి అభివృద్ధి సంస్థ (ఏడీసీఎల్) శ్రీకారం చుట్టింది. ఫేజ్-2 పనులను ఇటీవలే ప్రారంభించిన మిగతా 6లో..





ఎల్-1 ఎవరు?

విజయవాడ మెట్రోకు నాలుగు కంపెనీల జాయింట్ బిడ్లు

- ఎల్‌అండ్‌టీ-రిత్విక్, మెగా-ఎన్‌సీసీలు జాయింట్‌గా..
- రెండు సంస్థల్లో ఎవరికి టెండర్ దక్కుతుందో..

(ఆంధ్రజ్యోతి, విజయవాడ) : విజయజవాడ మెట్రోరైల్ టెండర్లలో బిడ్లు వేసిన కాంట్రాక్టు సంస్థల్లో ఎల్-1గా నిలిచేది ఎవరు అనే అంశం ఆసక్తికరంగా మారింది. ఏపీ మెట్రోరైల్ కార్పొరేషన్ పిలిచిన విజయవాడ మెట్రోరైల్ టెండర్లలో తుదిగడువు నాటికి రెండు బిడ్లు పడ్డాయి. ఎల్‌అండ్‌టీ-రిత్విక్ జాయింట్ వెంచర్‌గా ఒక టెండర్, మెగా-ఎన్‌సీసీ జాయింట్ వెంచర్‌గా రెండో బిడ్ పడింది. ఈ రెండు బిడ్లను ఏపీ మెట్రోరైల్ కార్పొరేషన్ అధికారులు గుర్తించారు. ఈ రెండు జాయింట్ వెంచర్లకు సంబంధించిన ఫైనాన్షియల్ బిడ్లను రెండు రోజుల్లో తెరిచే అవకాశం ఉంది. ఫైనాన్షియల్ బిడ్లను తెరిస్తే కానీ ఎల్-1గా ఏ సంస్థ నిలుస్తుందో తెలుస్తుంది. మెట్రో ప్రాజెక్టుల నిర్మాణంలో బిడ్లను సమర్పించిన సంస్థల్లో ఒక్క ఎల్‌అండ్‌టీకే అనుభవం ఉంది. హైదరాబాద్ మెట్రోను ఎల్‌అండ్‌టీ సంస్థ నిర్మించిన సంగతి తెలిసిందే. ఇది బీజేపీ నేత సీఎం రమేశ్‌కు చెందిన సంస్థ.

జాయింట్ బిడ్లు ఎందుకు?

విజయవాడ మెట్రోరైల్ ప్రాజెక్టు మొదటి దశలో గన్నవరం నుంచి ఎన్‌హెచ్-16 మీదుగా రామవరప్పాడు రింగ్, ఏలూరు మిగతా 6లో..

సమష్టిగా సమరం

స్థానిక ఎన్నికలే టార్గెట్‌గా కూటమి నేతల సమావేశం

- బలాబలాల ఆధారంగా పోటీ చేద్దామని నిర్ణయం
- నియోజకవర్గాల అపరిష్కృత అంశాలపై దృష్టి
- గ్రేటర్ విజయవాడపై సుదీర్ఘ సమయం చర్చ
- సీఎం సానుకూలంగా ఉన్నారన్న ఎంపీ కేశినేని చిన్ని
- వైసీపీ విమర్శలకు ధీటైన సమాధానం ఇవ్వాలని పిలుపు
- హాజరైన ఎమ్మెల్యేలు, మూడు పార్టీల జిల్లా అధ్యక్షులు
- కలిసికట్టుగా చంద్రబాబును కలవాలని నిర్ణయం
- ఇకపై ప్రతినెలా కూటమి నాయకుల సమావేశం



సమావేశంలో పాల్గొన్న కూటమి ప్రజాప్రతినిధులు, ఆ పార్టీ జిల్లా అధ్యక్షులు

స్థానిక సమరంలో సమష్టి వ్యూహానికి కూటమి నేతలు శ్రీకారం చుట్టారు. బలాబలాల ఆధారంగా పోటీచేయాలని నిర్ణయించారు. ఈలోపే నియోజకవర్గాల పరిధిలో సమస్యలు పరిష్కరించాలని, నిధులు రాబట్టాలని, సరికొత్త అభివృద్ధి చేసి చూపించాలని ప్రణాళిక వేసుకున్నారు. నోరుపారేసుకునే వైసీపీ నేతలకు ధీటైన సమాధానం చెప్పాలని, వారు చేసిన తప్పులను ప్రజలకు చూపించాలని నిర్ణయించడంతో పాటు కూటమి నేతలంతా కలిసికట్టుగా అడుగులు వేయాలని విజయవాడలో శనివారం జరిగిన సమావేశంలో నిర్ణయించారు.

(ఆంధ్రజ్యోతి, విజయవాడ) : నగరంలోని ఆర్‌అండ్‌బీ అతిథి గృహంలో కృష్ణా, ఎన్టీఆర్ జిల్లాల కూటమి ప్రజాప్రతినిధులు, పార్టీ నాయకుల ఆంతరంగిక సమావేశం శనివారం జరిగింది. ముఖ్యమంత్రి చంద్రబాబు ఆదేశాల మేరకు మంత్రి కొల్లు రవీంద్ర అధ్యక్షతన ఈ సమావేశం జరిగింది. టీడీపీ నుంచి ఎన్టీఆర్, కృష్ణాజిల్లా అధ్యక్షులు నెట్టెం రఘురాం, కొనకళ్ల నారాయణరావుతో పాటు ఎంపీ కేశినేని శివనాథ్, ఎమ్మెల్యేలు యార్లగడ్డ వెంకట్రావు, బొండా ఉమామహేశ్వరరావు, వసంత కృష్ణప్రసాద్, శ్రీరాం తాతయ్య, కాగిత కృష్ణప్రసాద్, మండలి బుద్ధప్రసాద్, వర్ల కుమార్‌రాజా, బోడె ప్రసాద్ పాల్గొన్నారు. జనసేన తరపున ఆ పార్టీ ఎన్టీఆర్ జిల్లా అధ్యక్షుడు సామినేని ఉదయభాను, బీజేపీ తరపున ఆ పార్టీ ఎన్టీఆర్ జిల్లా అధ్యక్షుడు అడ్డూరి శ్రీరామ్ విచ్చేశారు. చంద్రబాబుతో మాట్లాడాకే తాను సమావేశానికి వస్తానని కొలికపూడి సమాచారం పంపారు. స్థానిక సంస్థలే ప్రధాన అజెండాగా చర్చ సాగింది. స్థానిక సంస్థల ఎన్నికలు తరుముకొస్తున్న నేపథ్యంలో, కూటమి నేతలు, ప్రజాప్రతినిధులంతా మిగతా 6లో..

జిల్లాల విభజన.. మార్పులు, చేర్పులపై..

ఉమ్మడి జిల్లాను రెండుగా విభజించిన నేపథ్యంలో ఎదురవుతున్న చిక్కుముడులపైనా చర్చ జరిగింది. గన్నవరం, పెనమలూరును ఎన్టీఆర్ జిల్లాలో కలపాలని, కైకలూరు, ముదినేపల్లిని కృష్ణాజిల్లాలో కలపాలని ఎమ్మెల్యేలు కోరారు. జిల్లా పేరు మార్పు విషయంలో చర్చ జరగ్గా, భిన్నాభిప్రాయాలు వ్యక్తమయ్యాయి. చర్చించుకున్న అన్ని అంశాలను సీఎం చంద్రబాబు వద్ద ప్రస్తావించాలని అందరూ నిర్ణయించారు. అభివృద్ధి పనులకు, ప్రాజెక్టులకు నిధులు రాబట్టే అంశాలపైనా మాట్లాడాలని ప్రతిపాదించారు. ఇకపై ప్రతినెలా కూటమి నేతలు, ప్రజాప్రతినిధులు సమావేశం కావాలని నిర్ణయించారు.



ఇంజన్ నుంచి పొగలు రావడంతో నిలిచిపోయిన ఆర్టీసీ బస్సు

ఆర్టీసీ బస్సులో పొగలు

భయాందోళన చెందిన ప్రయాణికులు

నందిగామ వద్ద ఘటన

నందిగామ, అక్టోబరు 25 (ఆంధ్రజ్యోతి) : ఆర్టీసీ బస్సు నుంచి పొగలు రావడంతో ప్రయాణికులు ఉలిక్కిపడ్డారు. శనివారం సాయంత్రం విజయవాడలోని గవర్నర్‌పేట డిపోకు చెందిన ఆర్టీసీ బస్సు కోదాడ వెళ్తుండగా, నందిగామ సమీపంలోకి రాగానే ఇంజన్ నుంచి పొగలు వచ్చాయి. ప్రయాణికులు భయంతో కేకలు వేయడంతో డ్రైవర్ బస్సును నిలిపివేశాడు. ఇంజన్ ఆయిల్ లీకవడంతో పొగలు వచ్చినట్లు నిర్ధారించారు. ముందుకు వెళ్లేందుకు ప్రయాణికులు నిరాకరించడంతో మరో బస్సులోకి ఎక్కించి ప్రయాణికులను పంపారు. ఈ ఘటన జరిగిన సమయంలో బస్సులో 15 మంది ప్రయాణికులు ఉన్నారు.

స్థానిక ట్రాన్స్‌పోర్టర్లకు అండగా ఉంటా..
- ఎన్టీటీపీఎస్ వద్ద దీక్షలను విరమింపజేసిన ఎమ్మెల్యే వసంత 6

పాముకాటుతో రైతు మృతి
- గొల్లనపల్లి పంటపొలంలో ఘటన 6

యువతకు క్రీడా ప్రోత్సాహంలో ప్రభుత్వ నిబద్ధత
- శాప్ చైర్మన్ రవినాయుడు



పాండురంగడి ఉత్సవాలు ఘనంగా నిర్వహించాలి

- ఈనెల 31 నుంచి నవంబరు 5వ తేదీ వరకు నిర్వహణ
- కరపత్రాలు ఆవిష్కరించిన మంత్రి కొల్లు రవీంద్ర 6

అంతకుమించి

ప్రైవేట్ స్లీపర్ బస్సుల్లో నిబంధనలకు విరుద్ధంగా సరుకు రవాణా

- బెజవాడ నుంచి వెళ్లే ప్రతి బస్సులోనూ లోడింగ్
- పార్శిల్‌లో సరుకు ఏముందో తెలియకుండానే అనుమతి
- మత్తు పదార్థాలు, ఎన్‌డీపీఎల్ లిక్కర్ సైతం
- అదనపు ఆదాయం కోసం యాజమాన్యాల అక్రమాలు
- మామూళ్లతో మిన్నకుండిపోతున్న అధికారులు
- ప్రమాదకరంగా ప్రయాణిస్తున్న ప్రయాణికులు



ప్రజా రవాణాకు పర్మిట్ అంటారు.. కానీ, సరుకు రవాణా కానిచ్చేస్తారు.. రవాణా చేసే పార్శిల్‌లో ఎలాంటి సరుకు ఉందో చూడరు.. పార్శిల్ సైజు, బరువును బట్టి నిర్ణయించిన రేటు ఇచ్చారా.. లేదా? అనేది మాత్రమే పరిగణనలోకి తీసుకుంటారు. సొమ్ము ఇస్తే చాలు.. ఎలాంటి సరుకైనా, ఎక్కడికైనా చేరవేసేస్తారు. విజయవాడ కేంద్రంగా ప్రైవేట్ ట్రావెల్స్ ఏసీ స్లీపర్ బస్సుల్లో రోజూ జరిగే అక్రమాల తంతు ఇదంతా..

(ఆంధ్రజ్యోతి, విజయవాడ సిటీ) : నగరం నుంచి రోజూ వెయ్యికి పైగా ప్రైవేట్ ఏసీ స్లీపర్ బస్సులు ప్రయాణం సాగిస్తాయి. 10 లక్షల జనాభా పైబడిన నగరం నుంచి రోజూ వేలమంది బస్సు, రైలు, విమాన మార్గాల ద్వారా రాకపోకలు సాగిస్తుంటారు. బెంగళూరు, హైదరాబాద్, విశాఖపట్నం, చెన్నై, ముంబై, పూణె, నాగ్‌పూర్, తిరుపతి తదితర ప్రాంతాలకు రాకపోకలు సాగించే ప్రజలు అత్యధికంగా బస్సు ప్రయాణాన్ని ఎంచుకుంటారు. గడిచిన ఐదేళ్లలో ప్రైవేట్ ట్రావెల్స్‌లో ప్రయాణించే వారి సంఖ్య విపరీతంగా పెరిగింది. దీన్ని గమనించిన బస్సు యజమానులు గతంలో సీటింగ్‌తో మిగతా 6లో..


పుట్టలో పాలుపోసి నాగులచవితి వేడుకలు ప్రారంభిస్తున్న ఎమ్మెల్యే మండలి దంపతులు


సుబ్రహ్మణ్యేశ్వరాలయంలోని పుట్ట వద్ద పాలుపోస్తున్న భక్తులు


చోడవరం నాగేంద్రస్వామి (ఇన్‌సెట్లో), పుట్టలో పాలుపోస్తున్న భక్తులు

వైభవంగా నాగులచవితి

● మోపిదేవి, చోడవరం ఆలయాలకు పోటెత్తిన భక్తులు ● పిల్లలకు పాలు, భక్తులకు పులిహోర పంపిణీ

మోపిదేవి, అక్టోబరు 25 (ఆంధ్రజ్యోతి) : నాగుల చవితి పర్వదినం సందర్భంగా మోపిదేవి సుబ్రహ్మణ్యేశ్వరస్వామి దేవాలయానికి భక్తులు వేలాదిగా తరలివచ్చారు. శనివారం తెల్లవారుజాము 2.30 గంటలకు ఎమ్మెల్యే మండలి బుద్ధప్రసాద్ - విజయలక్ష్మీ దంపతులు నాగపుట్ట వద్ద పూజలు చేసి నాగుల చవితి ఉత్సవాలు ప్రారంభించారు. స్వామివారిని దర్శించుకుని విశేష పూజలు చేశారు. ఈవో దాసరి శ్రీరామవరప్రసాదరావు ఎమ్మెల్యే దంపతులకు స్వామివారి చిత్రపటం, ప్రసాదాలు అందజేశారు. తెల్లవారుజాము 3.30 గంటల నుంచి భక్తులకు నాగపుట్ట దర్శనం కల్పించారు. భక్తు లు వేలాదిగా ఆలయానికి తరలిరావటంతో మోపిదేవి భక్తసంద్రంగా మారింది. పుట్టలో పాలుపోసి స్వామి వారిని దర్శించుకునేందుకు కిలోమీటర్ మేర భక్తులు బారులు తీరారు. దేవస్థానం ఆధ్వర్యంలో సత్వరమే నాగపుట్ట దర్శనం కల్పించేలా ఏర్పాట్లు చేశారు. క్యూ లైన్లలో వేచి ఉన్న భక్తుల సౌకర్యార్థం వాటర్ బాటిల్స్, మజ్జిగ, పులిహోర ప్రసాదాలు భక్తులకు పంపిణీ చేశారు. పుట్టలో పాలుపోసిన భక్తులు స్వామి వారిని దర్శించుకుని కార్తీక దీపాలు వెలిగించి మొక్కుబడులు చెల్లించుకున్నారు. చిన్న పిల్లలకు చెవిపోగులు కుట్టించారు. తలనీలాలు సమర్పించారు. వివాహం కానీ యువతీ, యువకులు పుట్టలో పాలు పోసి స్వామివారిని దర్శించుకుని నాగవల్లి వృక్షం వద్ద ముడుపులు కట్టారు. అనతికాలంలోనే వారి కోర్కెలు సిద్ధిస్తాయని విశ్వాసం కలిగి ఉన్నారు. ఎంపీ వల్లభనేని బాలశౌరి నాగపుట్టలో పాలుపోసి స్వామివారిని దర్శించుకుని విశేష పూజలు చేశారు. అర్చక బృందం వేదమంత్రాలతో ఆశీర్వచనం పలికి శేషవస్త్రాలతో ఆయనను సత్కరించారు. ఈవో దాసరి శ్రీరామవరప్రసాదరావు స్వామివారి చిత్రపటం, ప్రసాదాలు ఎంపీకి అందజేశారు. అవనిగడ్డ డిఎస్పీ తాళ్లూరి విద్యశ్రీ ఆధ్వర్యంలో చల్లపల్లి, అవనిగడ్డ సీఐలు ఈశ్వరరావు, యువకుమార్ పర్యవేక్షణలో పటిష్టమైన బందోబస్తు ఏర్పాట్లు చేశారు. మోపిదేవి ఎస్సై సత్యనారాయణ ఆధ్వర్యంలో భక్తులకు సత్వరమే స్వామి వారి దర్శనం కలిగేలా పటిష్టమైన చర్యలు చేపట్టారు.

ఇంద్రకీలాద్రిపై ఆలయంలో..

ఇంద్రకీలాద్రి, అక్టోబరు 25 (ఆంధ్రజ్యోతి): ఇంద్రకీలాద్రిపై కనకదుర్గమ్మ గుడి ఉపాలయమైన సుబ్రహ్మణ్యేశ్వరస్వామి ఆలయ ప్రాంగణంలోని పుట్ట వద్ద నాగుల చవితి వేడుకలు శనివారం భక్తి ప్రపత్తులతో జరిగాయి. భక్తులు అధిక సంఖ్యలో నాగపుట్టలో పాలు పోసి, విశేషపూజలు చేశారు. సర్పాన్ని పూజించడం వల్ల సర్పదోషాలు తొలగిపోతాయని, సుఖసంతోషాలతో జీవిస్తారని భక్తుల ప్రగాఢ విశ్వాసం. సంప్రదాయం ప్రకా రం ఈవో శీనానాయక్ దంపతులు, చైర్మన్ బొర్రా గాం ధీ దంపతులు నాగపుట్టలో పాలు పోసి ఆలయ స్థానాచార్యుడు ఆధ్వర్యంలో ప్రత్యేక పూజలు చేశారు. భక్తుల రద్దీని దృష్టిలో ఉంచుకుని దేవస్థానం అధికారులు ఏర్పాట్లు చేశారు.


నాగపుట్టకు పూజలు చేసి, పాలుపోస్తున్న ఈవో శీనానాయక్, చైర్మన్ బొర్రా గాంధీ దంపతులు


మోపిదేవి ఆలయం వెలుపల బారులు తీరిన భక్తులు


ఎంపీ బాలశౌరికి స్వామివారి చిత్రపటం అందజేస్తున్న ఈవో

చోడవరంలో ఆకట్టుకున్న సాంస్కృతిక ప్రదర్శనలు

పెనమలూరు : చోడవరం నాగేంద్రస్వామి పుట్టలో వేలాది మంది భక్తులు పాలు పోసి మొక్కులు తీర్చుకున్నారు. ఆలయ పరిసరాల్లో టెంట్లు అన్నప్రసాద వితరణ గావించారు. సాంస్కృతిక కార్యక్రమాలు భక్తులను అలరించాయి. శనివారం తెల్లవారుజామున మూడు గంటలకు మంగళ వాయిద్యాలతో చవితి వేడుకలను ప్రారంభించారు. వేణుగోపాల స్వామి భక్త సమాజం సంకీర్తన కార్యక్రమం ప్రారంభించారు. వేదాంతం పార్థసారథి బృందం భరతనాట్య ప్రదర్శన ఆకట్టుకుంది. టీడీపీ తాడిగడప మునిసిపాలిటీ అధ్యక్షుడు అనుమోలు ప్రభాకరరావు, వరలక్ష్మీదంపతులు, రాష్ట్ర దస్తావేజుల సేవా సంఘం అధ్యక్షుడు తుమ్మలపల్లి హరికృష్ణ, నీలాసౌజన్య, కేఎల్ యూనివర్సిటీ ప్రతినిధి కోనేరు సత్యనారాయణ, శివకాంచనలత, మిక్కిలినేని పూర్ణచంద్రరావు, విజయకుమారి, విజయవాడ బ్యాంక్ కాలనీకి చెందిన కానూరు కోటేశ్వరరావు, సౌభాగ్యలక్ష్మి దంపతులు, ఆంధ్ర హోమ్ ఫుడ్స్ యజమానులు నాగుల చవితి మహోత్సవానికి తమ వంతు సహకారం అందించారు. ఎమ్మెల్యే బోడె ప్రసాద్, హేమ చౌదరి దంపతులు స్వామి వారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు చేశారు. ఆర్టీసీ యాజమాన్యం వివిధ ప్రాంతాల నుంచి బస్సులను ఏర్పాటు చేసింది. సీఐ వెంకటరమణ తన సిబ్బందితో బందోబస్తు ఏర్పా టు చేశారు. గ్రామ టీడీపీ అధ్యక్షుడు కలపాల శ్రీధర్ గ్రామస్థులతో కమిటీగా ఏర్పడి భక్తులకు సౌకర్యాలను పర్యవేక్షించారు.



పాండురంగ ఉత్సవాల కరపత్రాలను ఆవిష్కరిస్తున్న మంత్రి రవీంద్ర, పక్కన మంత్రిని మర్యాదపూర్వకంగా కలిసిన డీఎంహెచ్‌వో యుగంధర్

పాండురంగస్వామి ఉత్సవాలను ఘనంగా నిర్వహించాలి

మచిలీపట్నం టౌన్, అక్టోబరు 25 (ఆంధ్రజ్యోతి) : ఈనెల 31 నుంచి నవంబరు 5వ తేదీ వరకు పాండురంగ స్వామి ఉత్సవాలను వైభవంగా జరపాలని మంత్రి కొల్లు రవీంద్ర అధికారులకు సూచించారు. ఆర్ అండ్ బి అతిథి గృహంలో పాండురంగ స్వామి ఉత్సవాల కరపత్రాలను శనివారం ఆయన ఆవిష్కరించారు. డీసీఎంఎస్ చైర్మన్ బండి రామకృష్ణ, టీడీపీ సీనియర్ నాయకుడు గొర్రెపాటి గోపీచంద్, గోల్డ్ ప్రిన్స్ అధినేత చలమలశెట్టి నరసింహారావు, మచిలీపట్నం అర్బన్ బ్యాంకు చైర్మన్ దిలీప్‌కుమార్, టీడీపీ నాయకులు మోటమర్రి బాబా ప్రసాద్, పల్లపాటి సుబ్రహ్మణ్యం, పంచపర్వాల కాశీవిశ్వనాథం, పిప్పళ్ల వెంకన్న, లోగిశెట్టి వెంకటస్వామి, బీజేపీ నాయకుడు పంతం గజేంద్ర, మార్కెట్ యార్డు చైర్మన్ కుంచే నాని, కమిషనర్ బాపిరాజు, ఆలయ ప్రధాన అర్చకుడు టేకి నరసింహం తదితరులు పాల్గొన్నారు.

డీఎంహెచ్‌వో యుగంధర్ మర్యాదపూర్వక కలయిక

జిల్లాలో వైరల్ జ్వరాలను అరికట్టేందుకు చర్యలు తీసుకోవాలని మంత్రి రవీంద్ర శనివారం డీఎంహెచ్‌వో యుగంధర్‌కు సూచించారు. పదవీ బాధ్యతలు స్వీకరించిన డీఎంహెచ్‌ఓ యుగంధర్ శనివారంమంత్రిని మర్యాద పూర్వకంగా కలిశారు. కలెక్టర్ బాలాజీ పిలుపు మేరకు శనివారం జిల్లా అధికారులు కలెక్టరేట్‌కు సైకిళ్లపై వచ్చారు. డీఎంహెచ్‌వో యుగంధర్ తన కార్యాలయం నుంచి కలెక్టరేట్‌కు సైకిల్‌పై వచ్చారు. కలెక్టర్ బాలాజీని మర్యాద పూర్వకంగా కలిసి మొక్క అందజేశారు.

ఎల్-1 ఎవరు?

(5వ పేజీ తరువాయి)

రోడ్డు మీదుగా రైల్వేస్టేషన్, బస్టాండ్ వరకు మొదటి కారిడార్, పెనమలూరు సెంటర్ నుంచి బందరు రోడ్డు మీదుగా పీఎన్‌బీఎస్ వరకు రెండో కారిడార్‌ను 38 కిలోమీటర్ల మేర రూ.11,498 కోట్లతో నిర్మించాల్సి ఉంది. ఇందులో సివిల్ నిర్మాణాలైన వయాడక్ట్ పనుల కోసం రూ. 4,500 కోట్లతో ఏపీ మెట్రోరైల్ కార్పొరేషన్ అధికారులు టెండర్లు పిలిచారు. రెండు కారిడార్లకు సంబంధించి కూడా ఒకే టెండర్‌గా పిలిచారు. బిట్ ప్యాకేజీలుగా టెండర్లు పిలిచి ఉంటే అనేక కాంట్రాక్టు సంస్థలు పాలు పంచుకునే అవకాశం ఉండేది. సింగిల్ టెండర్లుగా పిలవటం వల్ల భారీ కాంట్రాక్టు సంస్థలు, ఈ రం గంలో అనుభవం ఉన్న సంస్థలు పాలుపంచుకునే అవకాశం ఏర్పడింది. రూ .4,500 కోట్ల వ్యయం కాబట్టి జాం యింట్ వెంచర్‌గా అవకాశం కల్పించాలని ఇంతకుముందు నిర్వహించిన ప్రీబిడ్ మీటింగ్‌లో కాంట్రాక్టు సంస్థలు అభ్యర్థించాయి. ఆ అభ్యర్థనను దృష్టిలో ఉంచుకుని ఏపీఎంఆర్‌సీ అధికారులు సానుకూలంగా స్పందించటంతో నాలుగు పెద్ద కాంట్రాక్టు సంస్థలు కన్సార్టియంగా ఏర్పడి రెండు బిడ్లను వేశాయి.

దాడుల భయం

● అర్ధాంతరంగా నిలిచిపోయిన ప్రైవేటు ట్రావెల్స్ బస్సులు

విజయవాడ సిటీ, అక్టోబరు 25 (ఆంధ్రజ్యోతి): కర్నూలు బస్సు దహనం నేపథ్యంలో బెజవాడలో చేపట్టిన ప్రైవేటు ట్రావెల్స్ బస్సుల తనిఖీ మొక్కుబడిగా సాగింది. శనివారం రాత్రి తనిఖీలు చేపడతామని జిల్లా ఆర్టీఏ కార్యాలయం నుంచి ముందస్తుగానే సమాచారం లీకవడంతో నిబంధనలకు విరుద్ధంగా నడిచే బస్సులు నిలిచిపోయాయి. ప్రభుత్వ ఆదేశాలతో మూడు బృందాలుగా ఏర్పడి జిల్లా రవాణా శాఖ అధికారులు నిర్వహించిన తనిఖీలు తూతూ మంత్రంగానే సాగాయి. బెజవాడ నుంచి రోజూ వందల బస్సులు హైదరాబాద్, బెంగళూరు, చెన్నై, విశాఖపట్నం, నాగ్‌పూర్, ముంబై, తిరుపతి ప్రాంతాలకు వెళ్తుంటాయి. విజయవాడ మీదుగా కొన్ని వందల బస్సులు నడుస్తుంటాయి. విజయవాడలో అధికారుల తనిఖీల సమాచారం ముందుగానే తెలియడంతో బస్సులను యజమాను లు నిలిపివేశారు. దాదాపు 80 శాతం బస్సులు నిలిచిపోయాయి. ఆన్‌లైన్‌లో కొనుగోలు చేసిన టికెట్లను రద్దు చేశారు. కొన్ని ఆన్‌లైన్ పోర్టల్స్‌ను నిలిపివేశారు. దీంతో ప్రతిరోజూ రాత్రి 8 గంటల నుంచి 11 గంటల వరకు ట్రావెల్స్ బస్సులతో కిటకిటలాడే రామవరప్పాడు రింగ్, బెంజిసర్కిల్, వారధి, హనుమాన్‌పేట, ఆర్టీసీ వై జంక్షన్ ప్రాంతాలు బోసిపోయాయి. ఆయా రోడ్లు నిర్మానుష్యంగా మారాయి. అకస్మాత్తుగా బస్సులు రద్దు కావడంతో ప్రయాణికులు లబోదిబోమంటూ ఆర్టీసీ బస్సులను, రైళ్లను ఆశ్రయించారు. జిల్లా డిప్యూటీ ట్రాన్స్‌పోర్ట్ కమిషనర్ (డీటీసీ) మోహన్ పర్యవేక్షణలో అధికారులు నాలుగు బృందాలుగా ఏర్పడి బస్సులను తనిఖీలు చేశారు. వారధి వద్ద నలుగురు, రామవరప్పాడు నుంచి పొట్టిపాడు టోల్‌గేట్ వరకు ముగ్గురు, హనుమాన్‌పేట వద్ద ముగ్గురు, కీసర టోల్‌గేట్ వద్ద ముగ్గురు అధికారులు సిబ్బందితో కలిసి బస్సులను తనిఖీ చేశారు.

స్థానిక ట్రాన్స్‌పోర్టర్లకు అండగా ఉంటా

● నిమ్మరసం ఇచ్చి దీక్షలను విరమింపజేసిన ఎమ్మెల్యే వసంత

ఇబ్రహీంపట్నం, అక్టోబరు 25 (ఆంధ్రజ్యోతి): స్థానిక ట్రాన్స్‌పోర్టర్స్‌కు ఎల్లప్పుడు అండగా ఉంటామని ఎమ్మెల్యే వసంత వెంకట కృష్ణప్రసాద్ స్పష్టం చేశారు. 37 రోజులుగా ఉచిత బూడిద లోడింగ్ చేయాలని, టెండర్ రద్దు చేయాలని స్థానిక ట్రాన్స్‌పోర్టర్స్ ఎన్టీటీపీఎస్ గేటు సమీపంలో చేస్తున్న రిలే నిరాహార దీక్షలను శనివారం ఆయన విరమింపజేశారు. దీక్షాదారులకు నిమ్మరసం ఇచ్చి దీక్షలను ముగించినట్టు చెప్పారు. స్థానిక ట్రాన్స్‌పోర్టర్స్‌కు వారానికి 3 లారీలు ఉచితంగా బూడిద లోడింగ్ చేసేలా కాంట్రాక్టు సంస్థ లో ఒప్పందం చేయించామన్నారు. మంత్రి గొట్టిపాటి రవి దృష్టికి వీరి ఇబ్బందులు తీసుకెళ్లి న్యాయం చేస్తామన్నారు. చెన్నుబోయిన చిట్టిబాబు, మండల టీడీపీ అధ్యక్షుడు పెదర్ల రవి, చనమోలు నారాయణ, సొసైటీ అధ్యక్షుడు కోయ వెంకట్రావ్, షైలా సైదులు, అక్కల రామ్మోహన్ రావు (గాంధీ) పాల్గొన్నారు.

రాచమార్గానికి రయ్యిరయ్యిన..

(5వ పేజీ తరువాయి)

ఏడీసీఎల్ శనివారం ఫేజ్-3 పనులకు టెండర్లు పిలిచింది. ఈ పనుల్లో భాగంగా ఆరు వరుసల ఎలివేటెడ్ కారిడార్‌కు టెండర్లు పిలిచింది. ఉండవల్లి పంపింగ్ స్టేషన్ నుంచి మణిపాల్ హాస్పిటల్ పక్కగా ఎన్‌హెచ్-16కు ఇది అనుసంధానమవుతుంది. మొత్తం నాలుగు కిలోమీటర్ల స్ట్రెచ్ ఉంటుంది. ఆరు వరసల ఫ్లై ఓవర్‌తో పాటు అండర్‌పాస్‌లు కూడా ఉంటాయి. ఈ సీడ్ యాక్సెస్ రోడ్డు ఫేజ్-1లో అనంతవరం నుంచి వెంకటపాలెం వరకు నిర్మాణం ఇప్పటికే పూర్తయింది. వెంకటపాలెం నుంచి ఉండవల్లి పంపింగ్ హౌస్ వరకు ఫేజ్-2 పనులు 6 కిలోమీటర్ల మేర ప్రస్తుతం జరుగుతున్నాయి. కొన్ని భూ ఇబ్బందులు ఉన్నప్పటికీ పనులు చేపడుతున్నారు. ఫేజ్-3లో మాత్రం కొన్నిచోట్ల ఇళ్లను తొలగించాల్సి ఉంటుంది. భూసేకరణకు వెళ్లే అవకాశం కూడా ఉంది. ఫేజ్-3లో నాలుగు కిలోమీటర్ల మేర ఆరు వరుసల ఎలివేటెడ్ కారిడార్‌ను ప్రతిపాదించటానికి ముఖ్యమైన కారణాలు ఉన్నాయి. మూడు పెద్ద కాల్వలు, విజయవాడ మెయిన్ రైల్వే లైన్, కొండప్రాంతాలు ఉండటం వల్ల ఈ మార్గాన్ని ఎలివేటెడ్ కారిడార్‌గా నిర్మించాలని నిర్ణయించారు. రెండేళ్లలో దీని నిర్మాణ పనులు పూర్తవుతాయి.

అంతకుమించి

(5వ పేజీ తరువాయి)

ఉన్న బస్సులను ఏసీ స్లీపర్ కోచ్‌లుగా తయారు చేశారు.

నిబంధనలకు విరుద్ధంగా సరుకు రవాణా

కేవలం ప్రజల రాకపోకల కోసమే ఏసీ స్లీపర్ బస్సులకు అనుమతి ఉంటుంది. అయితే ప్రజారవాణా ద్వారా వచ్చే నగదుతో పాటు అక్రమార్జన కోసం యజమానులు సరుకు రవాణా కానిచ్చేస్తున్నారు. దీనికోసం బస్సు అడుగు భాగంలో ముందు నుంచి వెనుక వరకు ఓ క్యాబిన్ నిర్మాణం ఉంటుంది. క్యాబిన్‌లోకి సరుకు నింపేందుకు ప్రత్యేకంగా డోర్లను అమరుస్తున్నారు. బయట నుంచి చూస్తే క్యాబిన్, డోర్లు ఉన్నట్టు కనిపించకుండా ఈ నిర్మాణం ఉంటుంది. దాదాపు రెండు టన్నుల సరుకు పట్టేంతగా ఈ క్యాబిన్ ఉంటుంది. దీంతో పాటు బస్సు పైభాగాన్ని సరుకుతో నింపేస్తున్నారు. నగరంలోని గాంధీనగర్ ప్రెస్‌క్లబ్ రోడ్డులో, పాత ప్రభుత్వాసుపత్రి రోడ్డులో రోజూ బహిరంగంగానే ఈ అనధికార లోడింగ్ జరుగుతూ ఉంటుంది.

నిషేధిత సరుకు సైతం రవాణా

ధనార్జనే ధ్యేయంగా బస్సు యజమానులు, అక్రమార్జనే ధ్యేయంగా రవాణా శాఖ అధికారుల నిర్వాకం కారణంగా ఈ బస్సుల్లో నిషేధిత సరుకు సైతం యథేచ్ఛగా రవాణా అవుతుంది. కేంద్ర పాలిత ప్రాంతాల నుంచి నాన్ డ్యూటీ పెయిడ్ లిక్కర్ (ఎన్‌డీపీఎల్) ఈ బస్సుల ద్వారా రాష్ట్రంలోకి భారీగా చేరుతోంది. వీటితో పాటు పలు మత్తు పదార్థాలు సైతం ఈ బస్సుల్లో నిర్భయంగా రవాణా చేసేస్తున్నారు. చదరపు అడుగు పరిమాణంతో సుమారు 20 కేజీల బరువు ఉండే ఓ పార్శిల్ విజయవాడ నుంచి హైదరాబాద్ తీసుకెళ్లేందుకు రూ.వెయ్యికి పైగా వసూలు చేస్తున్నారు. ఆ పార్శిల్‌లో ఎలాంటి సరుకు ఉందో తెలుసుకునే ప్రయత్నం మాత్రం చేయట్లేదు.

యువతకు క్రీడా ప్రోత్సాహంలో ప్రభుత్వ నిబద్ధత

విజయవాడ స్పోర్ట్స్, అక్టోబరు 25 (ఆంధ్రజ్యోతి): రాష్ట్ర ప్రభుత్వం యువత అభివృద్ధి, క్రీడా ప్రతిభా ప్రోత్సాహం పట్ల నిబద్ధతతో పనిచేస్తుందని శాప్ చైర్మన్ రవి నాయుడు పేర్కొన్నారు. ఆచార్య నాగార్జున విశ్వవిద్యాలయంలో శాప్ ఆధ్వర్యంలో మూడు రోజులపాటు నిర్వహిస్తున్న కోచ్‌ల పునశ్చరణ తరగతులను ఆయన, శాప్ ఎండీ ఎస్ భరణీతో కలిసి శనివారం ప్రారంభించారు. రవినాయుడు మాట్లాడుతూ 2029 నాటికి రాష్ట్రాన్ని క్రీడా రాజధానిగా తీర్చిదిద్దడమే లక్ష్యమని, అందులో కోచ్‌ల పాత్ర కీలకమైనదన్నారు. శాప్ ఎండీ భరణీ మాట్లాడుతూ శాప్ కోచ్‌లు సాంకేతిక, నైతిక, శాస్త్రీయ పరమైన దృక్పథంతో మరింత అభివృద్ధి చెందుతారన్నారు. శాప్ ఏవో రామావత్ వెంకట రమణ నాయక్, శాప్ ఇండియా రిసోర్స్ నిపుణులు పాల్గొన్నారు.

మొంథా ముప్పు

(5వ పేజీ తరువాయి)

అయ్యాయన్నారు. వర్షంతో పాటు బలమైన గాలులు వీచే అవకాశం ఉందన్నారు. ఈ కారణంగా విద్యుత్ స్థంభాలు, చెట్లు పడిపోయే అవకాశం ఉంటుందన్నారు. గాలుల ప్రభావానికి చెట్లు పడిపోతే వెంటనే పునరుద్ధరించేలా చూడాలన్నారు. ఇందుకు అవసరమైన యంత్ర సామాగ్రి, క్రేన్లను సిద్ధంగా ఉంచాలని పేర్కొన్నారు. డివిజన్ స్థాయిలోని ఆర్డీవోలు, మండలస్థాయిలోని తహసీల్దార్లు.. ఇన్సిడెంట్ కమాండర్లుగా వ్యవహరించి ప్రమాదాలు జరగకుండా అప్రమత్తంగా ఉండాలని సూచించారు. ప్రత్యేక అధికారులు మండలాల్లోనే ఉండి ఎప్పటికప్పుడు పరిస్థితిని సమీక్షించాలన్నారు. తుఫాను కారణంగా ఎలాంటి విపత్కర పరిస్థితి ఎదురైనా వెంటనే స్పందించేలా, ఎదుర్కొనేలా సిద్ధంగా ఉండాలని సూచించారు. మత్స్యకారులు సముద్రంలో చేపలవేటకు వెళ్లొద్దని, ఇప్పటికే సముద్రంలో చేపలవేట కొనసాగించే వారిని వెనక్కి రప్పించే ఏర్పాట్లు చేయాలన్నారు. కాల్వగట్లు, కరకట్టలు బలహీనంగా ఉన్న చోట పటిష్టపరిచేందుకు ముందస్తు చర్యలు తీసుకోవాలన్నారు. అన్ని సెల్‌ఫోన్ టవర్లు సక్రమంగా పనిచేసేలా చూడాలని, విద్యుత్ సరఫరాకు అంతరాయం ఏర్పడితే జనరేటర్ సౌకర్యాన్ని కూడా ఏర్పాటు చేయాలన్నారు. తాగునీటి పథకాలు సక్రమంగా పనిచేసేలా చూడాలన్నారు. తుఫాను ప్రభావిత ప్రాంతాల్లో పునరావాస కేంద్రాలు ఏర్పాటుచేసి, వైద్య శిబిరాలు నిర్వహించాలని చెప్పారు. వాట్సాప్ గ్రూపుల్లో అధికారులకు ఎప్పటికప్పుడు సమాచారం పంపుతామని, క్షేత్రస్థాయిలో సచివాలయ, పంచాయతీ, రెవెన్యూ సిబ్బంది వారు పనిచేసే కేంద్రాల్లోనే అందుబాటులో ఉండాలని కలెక్టర్ పేర్కొన్నారు. కలెక్టరేట్‌లో 08672-252572 నెంబరుతో కంట్రోల్‌రూమ్‌ను ఏర్పాటు చేశామని ఆయన చెప్పారు. ఆర్డీవో, తహసీల్దార్ కార్యాలయాల్లోనూ కంట్రోల్‌రూమ్‌లను ఏర్పాటుచేసి త్వరగా సమాచారం తెలుసుకునేలా ఏర్పాట్లు చేయాలన్నారు. వారంలో ప్రసవించే గర్భవతులు ఉంటే, వారిని ముందే ఆసుపత్రులలో చేర్పించాలన్నారు. డయాలసిస్ పేషెంట్లను కూడా ఆసుపత్రులకు తరలించాలని చెప్పారు.

అప్రమత్తంగా ఉండాలి

● మంత్రి కొల్లు రవీంద్ర

తుఫానును దృష్టిలో ఉంచుకుని తీరప్రాంతాల్లో ఉండే ప్రజలు అప్రమత్తంగా ఉండాలని మంత్రి కొల్లు రవీంద్ర సూచించారు. ఆర్అండ్‌బీ అతిథి గృహంలో శనివారం రాత్రి మొంథా తుఫానుపై ముందు జాగ్రత్త చర్యలపై ఆయన చర్చించారు. తీర ప్రాంతాల్లో ఉండే పెదపట్నం, తాళ్లపాలెం, మంగినపూడి, తపసిపూడి గ్రామాల ప్రజలు అప్రమత్తంగా ఉండాలని మంత్రి సూచించారు. అధికారులను సమన్వయం చేసుకుంటూ టీడీపీ, జనసేన నాయకులు సహాయ చర్యలు చేపట్టాలని కోరారు.

నిత్యావసరాలు అందుబాటులో ఉంచండి

జేసీ నవీన్ మాట్లాడుతూ ప్రజలకు నిత్యావసర సరుకులు అందుబాటులో ఉంచాలని అధికారులను ఆదేశించారు. ఆదివారం సాయంత్రంలోగా అన్ని రేషన్ షాపుల్లో సరుకులు అందుబాటులో ఉండేలా చర్యలు తీసుకోవాలని చెప్పారు. ఈ పనిని ఆర్డీవోలు, తహసీల్దార్లు పర్యవేక్షించాలని సూచించారు. ఈ సమావేశంలో సహాయ కలెక్టర్ ఫర్హీన్ జాహిద్, డీఆర్వో కె.చంద్రశేఖరరావు, ఏఎస్పీలు వీవీ నాయుడు, సత్యనారాయణ, గుడివాడ, ఉయ్యూరు, మచిలీపట్నం ఆర్డీవోలు బాలసుబ్రహ్మణ్యం, హేలాషారోన్, కె.స్వాతి, పౌరసరఫరాల సంస్థ జిల్లా మేనేజర్ టి.శివరాంప్రసాద్, డీఎస్‌వో మోహన్‌బాబు, డీపీవో జె.అరుణ, వ్యవసాయశాఖ జేడీ పద్మావతి, ఆర్అండ్‌బీ, విద్యుత్, ఆర్‌డబ్ల్యూఎస్, వివిధ శాఖల అధికారులు పాల్గొన్నారు.

సమష్టిగా సమరం

(5వ పేజీ తరువాయి)

కలిసికట్టుగా ఉండాల్సిన అంశాలు, వ్యూహాలపై చర్చించుకున్నారు. సమన్వయంతో బరిలోకి దిగుదామని నిర్ణయించారు. షెడ్యూల్ విడుదలయ్యే నాటికే ఎవరెక్కడ పోటీ చేయాలన్న దానిపై నిర్ణయాలు తీసుకోవాలనుకున్నారు. నియోజకవర్గాలవారీగా ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీ లు, అభివృద్ధి పనులు పూర్తి చేసే అంశాలపైనా చర్చించారు. నియోజకవర్గాల్లో రోడ్లు అధ్వానంగా ఉన్నాయని, వాటిని అభివృద్ధి చేయాలని ఏకరువు పెట్టారు. నియోజకవర్గాల్లోని పనులు, వాటికి కావాల్సిన నిధులకు సంబంధించి తగిన ప్రతిపాదనలు సీఎం దృష్టికి తీసుకెళ్లాలని నిర్ణయించుకున్నారు.

గ్రేటర్ విజయవాడకు సై

గ్రేటర్ విజయవాడ అంశంపై ఆసక్తికర చర్చ నడిచింది. నగరాన్ని గ్రేటర్ చేస్తామని గతంలో అధికారంలో ఉన్న పలు సందర్భాల్లో హామీ ఇచ్చామని, ఇప్పుడు అవకాశం ఉంది కాబట్టి గ్రేటర్ హోదా కల్పించాలని ముఖ్యమంత్రి దృష్టికి తీసుకెళ్లాలని అందరూ నిర్ణయించారు. ఎంపీ కేశినేని శివనాథ్ మా ట్లాడుతూ గ్రేటర్ విషయాన్ని ముఖ్యమంత్రి దృష్టికి తీసుకెళ్లానని, ఆయన సుముఖంగా ఉన్నారని చెప్పారు. అందరం కలిసి ముఖ్యమంత్రి వద్దకు వెళ్లి ఈ అంశాన్ని ప్రస్తావిద్దామని సూచించారు.

పేర్ని, జోగి వ్యాఖ్యలకు ధీటుగా స్పందిద్దాం..

వైసీపీ నేతలు పేర్ని నాని, జోగి రమేశ్, ఇతర నేతలు రెచ్చిపోతున్నారని, వారికి తగి న విధంగా సమాధానం చెప్పాలని నిర్ణయించారు. వైసీపీ నాయకులు ఎ వరిని తిట్టినా, ఆరోపించినా కూటమి నాయకులు సంయుక్తంగా స్పందించాలని సూచించారు. బందరులో పేర్ని నాని స్పీడు పెంచాడని, మంత్రి కొల్లు రవీంద్ర తగిన కౌంటర్లు ఇవ్వాలని తమ అభిప్రాయాన్ని వ్యక్తం చేశారు.

ప్రాజెక్టులపైనా చర్చ

ఉమ్మడి కృష్ణాజిల్లాలో చేపట్టాల్సిన పలు ప్రాజెక్టులపైనా చర్చించారు. చోడవరం వద్ద చెక్‌డ్యామ్ కట్టాలన్న అభిప్రాయాన్ని గన్నవరం, పెనమలూరు ఎమ్మెల్యేలు వెంకట్రావు, బోడె ప్రసాద్ తెలిపారు. బుడమేరుకు శాశ్వత పరిష్కారంపై దృష్టి పెట్టాలన్నారు. సాగునీటి సమస్యను పరిష్కరించాలని ఎమ్మెల్యే కాగిత సూచించారు. పార్టీ పదవులకు సంబంధించి ఎమ్మెల్యేల అభిప్రాయాలను ప్రాధాన్యతగా తీసుకోవాలనే అంశాన్ని యార్లగడ్డ ప్రస్తావించారు.

పాముకాటుతో గొల్లనపల్లి రైతు మృతి

గన్నవరం, అక్టోబరు 25 (ఆంధ్రజ్యోతి): పాము కాటుకు గురై రైతు మృతి సంఘటన మండలంలోని గొల్లనపల్లిలో జరిగింది. గ్రామానికి చెందిన బొబ్బా సీతారామయ్య (82) శుక్రవారం ఉదయం 6గంటల సమయంలో పంట పొలాన్ని చూసేందుకు వెళ్లాడు. అక్కడ పాము కుడి కాలు మడమ పైన కాటు వేసింది. పాము కాటేసిన విషయం ఆయన గమనించలేదు. ఏదో కుట్టిందిలే అని ఇంటికి వచ్చి కుటుంబ సభ్యులకు చెప్పాడు. అప్పటికే కాలు నల్లబడటంతో అనుమానం వచ్చి చినఅవుటపల్లి పిన్నమనేని సిద్ధార్థ ఆస్పత్రికి తీసుకువెళ్లారు. అప్పటికే ఆలస్యం కావటంతో చికిత్స పొందుతూ శనివారం మృతి చెందాడు. ఆయనకు భార్య, కొడుకు, కుమార్తె ఉన్నారు. గన్నవరం పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు తెలిపారు.

పెనమలూరు

● పెనమలూరు ● గన్నవరం

బ్రాయిలర్ ధరలు

అమరావతి (రూ.లలో)

బ్రాయిలర్‌బర్డ్	140, 149, 160
చికెన్ విత్ స్కిన్	270
చికెన్ స్కిన్‌లెస్	280

నెక్ కోడిగుడ్డు ధర (100)

విజయవాడ జోన్ రైతు ధర రూ. 575

భూముల రీసర్వేపై గ్రామసభ



ఉయ్యూరు, అక్టోబరు 25 (ఆంధ్రజ్యోతి): ఆంధ్రప్రదేశ్ రీ సర్వే ప్రాజెక్టులో భాగంగా బోళ్లపాడులో భూముల రీసర్వే ముగిసిన సందర్భంగా శనివారం గ్రామంలో గ్రామసభ నిర్వహించి రైతువారి భూకమతాల ప్రకారం నమోదు చేసిన డ్రాఫ్టుల్యాండ్ రిజిస్టర్‌లో రికార్డుచేసిన ఎల్‌పీఎంలో రైతుల పేర్లు, ప్రభుత్వ భూముల వివరాలు తహసీల్దార్ శేషగిరిరావు ప్రజలకు తెలియజేశారు. దీనిపై ఎటువంటి అభ్యంతరాలు రానందున తుది ఆర్‌ఓఆర్ ప్రకటిస్తున్నట్టు తహసీల్దార్ ప్రకటించారు. ఎంపీటీసీ గంగారత్నం, పీఏసీఎస్ అధ్యక్షుడు గుంటక లక్ష్మీనారాయణరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

ఉపాధిహామీ ప్రజావేదిక 31న

ఉంగుటూరు, అక్టోబరు 25 (ఆంధ్రజ్యోతి) : ఉపాధిహామీ పథకం పనులపై 17వ విడత సామాజిక తనిఖీ ప్రజావేదిక కార్యక్రమం ఈ నెల 31న మండల పరిషత్ కార్యాలయం ఆవరణలో జరుగుతుందని ఎంపీడీవో ఇ.సత్యకుమార్ తెలిపారు. శనివారం ఆయన విలేకరులతో మాట్లాడుతూ 2024- 25నం. మండలంలో వివిధ గ్రామాల్లో జరిగిన పనులపై డీఆర్పీల నేతృత్వంలో సామాజిక తనిఖీ బృందాలు ఈ నెల 27నుంచి 30వరకు అన్నిగ్రామాల్లో గ్రామసభలు నిర్వహించి నివేదికలను ప్రజావేదికలో సమర్పిస్తాయన్నారు. ఈసందర్భంగా గ్రామసభల షెడ్యూల్‌ను ఆయన వివరించారు.

గ్రామసభల షెడ్యూల్

ఈనెల 27న నందమూరు, వెల్దిపాడు, ఉంగుటూరు, 28న ఎలుకపాడు, చికినాల, చాగంటిపాడు, వెన్నూతల, పొణుకుమాడు, ఆముదాలపల్లి, తుట్టగుంట, ఇందుపల్లి, మధిరపాడు, ఎన్.ఏ.పేట, 29న గారపాడు, పొట్టిపాడు, కొయ్యగూరపాడు, ముక్కపాడు, వేమండ, నాగవరప్పాడు, లంకపల్లి అగ్రహారం, 30న ఆత్కూరు, బొకినాల, పెదఅవుటపల్లి, తరిగొప్పల, మానికొండ, తేలప్రోలు, వేంపాడు గ్రామ సచివాలయాల్లో గ్రామసభలు జరుగుతాయని ఎంపీడీవో తెలిపారు.



బాపులపాడు మండల పరిషత్ కార్యాలయం సిబ్బందికి ఎస్‌బీఐ పథకాలను వివరిస్తున్న బ్రాంచీ మేనేజర్ రామారావు

ఎస్‌బీఐ రూపే కార్డుతో రూ.కోటి బీమా

హనుమాన్‌జంక్షన్, అక్టోబరు 25 (ఆంధ్రజ్యోతి): స్టేట్‌బ్యాంకు ఆఫ్ ఇండియా బ్యాంకు ఖాతా ద్వారా రూపే డెబిట్ కార్డు పొందిన వారికి కోటి రూపాయలు ఉచితంగా టర్మ్ ఇన్సూరెన్సు సౌకర్యం కల్పిస్తున్నట్లు ఆ బ్యాంకు హనుమాన్‌జంక్షన్ బ్రాంచీ మేనేజర్ బి.రామారావు తెలిపారు. శనివారం బాపులపాడు ఎంపీ డీవో, వెలుగు, తహసీల్దార్ కార్యాలయాల్లో పనిచేస్తున్న ఉద్యోగులకు ఎస్‌బీఐ అందిస్తున్న వివిధ పథకాలు, రుణాలుపై అవగాహన కల్పించారు. ప్రభుత్వ ఉద్యోగుల కోసం ప్రత్యేకంగా రూపే కార్డు ద్వారా కోటీ రూపాయలు బీమా పథకంతో పాటు తక్కువ వడ్డీపై వ్యక్తిగత రుణాలు అందిస్తున్నట్లు వివరించారు. తీసుకుంటున్న జీతం ఆధారంగా వివిధ కేటగిరిల్లో రూపే కార్డులు జారీ చేయడం జరుగుతుందని చెప్పారు. ఆ కార్డులు ద్వారా బహుళప్రయోజనాలు పొందవచ్చన్నారు. కార్యక్రమంలో ఎస్‌బీఐ ఫీల్డ్ ఆఫీసర్ మాధురి, ఎంపీడీవో కె.జోగేశ్వరరావు, ఈవోపీఆర్డీ లక్ష్మయ్య, తదితరులు పాల్గొన్నారు.



నూకల సాంబశివరావును సత్కరిస్తున్న మాజీ ఎమ్మెల్సీ వైవీబీ రాజేంద్రప్రసాద్, మిత్రమండలి

సాంబశివరావుకు డాక్టరేట్

ఉయ్యూరుకు గర్వకారణం : వైవీబీ

ఉయ్యూరు, అక్టోబరు 25 (ఆంధ్రజ్యోతి) : ప్రముఖ వ్యాపారవేత్త, సేవాతత్పరు డు, సాంస్కృతిక రంగాల్లో విశిష్ట సేవలందిస్తున్న నూకల సాంబశివరావుకు డాక్టరేట్ రావడం ఉయ్యూరుకు గర్వకారణమని టీడీపీ రాష్ట్ర ఉపాధ్యక్షుడు, మాజీ ఎమ్మెల్సీ వైవీబీ రాజేంద్రప్రసాద్ అన్నారు. బర్లింగ్టన్ స్టేట్ యూనివర్సిటీ నుంచి వ్యాపార, సామాజిక సేవా కార్యక్రమాలకు సంబంధించి సాంబశివరావు ఇటీవల డాక్టరేట్ అందుకున్న సందర్భంగా రాజేంద్రప్రసాద్ ఫ్రెండ్స్ సర్కిల్, టీడీపీ నాయకులు, పలువురు ప్రముఖుల ఆధ్వర్యంలో శనివారం పుష్పగుచ్ఛాలు అందజేసి శాలువాలతో ఘనంగా సత్కరించారు. ఉయ్యూరు మాజీ చైర్మన్ జంపాన పూర్ణచంద్రరావు, రాజులపాటి ఫణి, బూరెల నరేశ్, ప్రవీణ్, అజ్మతుల్లా, వాకర్స్ సభ్యులు సత్తార్, పూర్ణ, వంశీ, ఆంజనేయులు, కౌన్సిలర్ పరిమి సలోమి, అప్పలనాయుడు, సగీర్ తదితరులు పాల్గొని సాంబశివరావుకు శుభాకాంక్షలు తెలిపారు.

ఎమ్మార్పీఎస్ నేత మురళీ గుండెపోటుతో మృతి

గన్నవరం, అక్టోబరు 25 (ఆంధ్రజ్యోతి) : ఎమ్మార్పీఎస్ రాష్ట్ర ఉపాధ్యక్షుడు రాచేటి మురళీ(59) గుండెపోటుతో శుక్రవారం రాత్రి మృతి చెందారు. ఆయనకు భార్య, కొడుకు, కూతురు ఉన్నారు. ఎమ్మార్పీఎస్ ఆవిర్భావం నుంచి గ్రామస్థాయి కార్యకర్తగా మొదలై రాష్ట్ర నాయకుడిగా ఎదిగారు. తూర్పు గోదావరి జిల్లా రాజ మహేంద్రవరం అడిషనల్ ఎస్పీ ఎన్‌బీఎం మురళీకృష్ణ, రిటైర్డ్ ఆర్డీవో చెరుకూరి రంగయ్య, సీనియర్ న్యాయవాదులు అనుమోలు వెంకటేశ్వరరావు, జీఎస్‌ఆర్ మూర్తి, అంజియ్య, ఎమ్మార్పీఎస్ నాయకులు మందా వేణుబాబు, మానికొండ శ్రీధర్, సీపీఎం, సీపీఐ నాయకులు మల్లంపల్లి ఆంజనేయులు, కాట్రగడ్డ రామచంద్రజోషి తదితర నాయకులు మురళీ మృతదేహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు.



తహసీల్దార్ కార్యాలయం వద్ద ధర్నా చేస్తున్న సీఐటీయూ నేతలు

మల్లవల్లి సీపీసీ యూనిట్

లీజు ప్రతిపాదనలు విరమించుకోవాలి

హనుమాన్‌జంక్షన్, అక్టోబరు 25 (ఆంధ్రజ్యోతి) : మల్లమల్లి పారిశ్రామికవాడ ఫుడ్‌పార్క్‌లో కోట్లాది రూపాయలు వ్యయంతో నిర్మించిన (కోర్ ప్రాసెసింగ్ సెంటర్) సీపీసీ యూనిట్‌ను లూలూ కంపెనీకి ఇవ్వడానికి ప్రభుత్వం చేస్తున్న ప్రతిపాదనలను విరమించుకోవాలని డిమాండ్ చేస్తూ శనివారం సీఐటీయూ బాపులపాడు మండల కమిటీ ఆధ్వర్యంలో తహసీల్దార్ కార్యాలయం వద్ద ధర్నా నిర్వహించారు. రైతు ప్రయోజనాల కోసం ఏర్పాటు చేసిన సీపీసీ యూనిట్‌ను ప్రైవేట్ కంపెనీకి లీజుకు ఇవ్వకుండా ప్రభుత్వమే నిర్వాహించాలని డిమాండ్ చేశారు. అనంతరం సర్వే డీటీ రాజేందర్‌కు వినతిపత్రం అందజేశారు. సీఐటీయూ బాపులపాడు మండల కార్యదర్శి నల్లి ఆంజనేయులు, జిల్లా కమిటీ సభ్యులు కళ్లం వెంక టేశ్వరరావు, తోట సాంబశివరావు, బేత శ్రీనివాసరావు, రాజనాల సురేష్, ఎర్రుబోయిన కొండలరావు, కుటుంబరావు తదితరులు పాల్గొన్నారు.

భక్తిశ్రద్ధలతో నాగుల చవితి

- కిటకిటలాడిన ఆలయాలు
- పుట్టలో పాలు పోసి మొక్కులు తీర్చుకున్న భక్తులు

గన్నవరం, అక్టోబరు 25 (ఆంధ్రజ్యోతి): మండలంలో నాగుల చవితిని భక్తులు భక్తి శ్రద్ధలతో జరుపుకున్నారు. శనివారం తెల్లవారు ఝాము నుంచే గ్రామాల్లోని పుట్టల వద్ద పాలు పోసేందుకు మహిళలు బారులు తీరారు. కేసరపల్లి శివారులోని ఉమ్మడి నాగేంద్ర క్షేత్రంలో పాలుపోసేందుకు అధిక సంఖ్యలో భక్తులు వచ్చారు. ఆలయ ప్రాం గణం భక్తులతో కిటకిటలాడింది. ఆలయ కమిటీ భక్తులకు తగిన ఏర్పాట్లు చేశారు. పురుషోత్తపట్నం, ముస్తాబాద, సూరంపల్లి, కొండపావులూరు, గొల్లనపల్లి, వీరపనేని గూడెం, చిక్కవరం తదితర గ్రామాల్లో భక్తులు నాగులచవితి పర్వదినాన్ని పుట్టలో పాలు పోసి ప్రత్యేక పూజలు జరిపారు.

ఉయ్యూరు: నాగుల చవితి పండుగ పురస్కరించుకుని నాగేంద్రస్వామి ఆలయాలు, శివాలయాల్లో పుట్టలో పాలు పోసేందుకు శనివారం భక్తులు తరలిరాగా ఆలయ ప్రాంగణాలు కిక్కిరిసాయి. జగదంబాసమేత సోమేశ్వరస్వామి ఆలయం, చినఓగిరాల, ఆకునూరు, పెదఓగిరాల, కాటూరు రోడ్డు లో ఆలయాలకు భక్తులు వేకువజాము నుంచి తరలివచ్చి పుట్టలో పాలుపోసి పూజ లు చేశారు. నాగులచవితి పర్వదినం పురస్కరించుకుని సత్యదేవా ఫైనాన్స్ అధినేత, లయన్స్‌క్లబ్, వాకర్స్ అసోసియేషన్ సభ్యుడు రామసత్యకిషోర్ ఆధ్వర్యంలో ఆవుపాల ప్యాకెట్లు భక్తులకు పంపిణీ చేశారు. శివా లయం మాజీ చైర్మన్ చిందా కుటుంబ రాజు, శ్రీనివాసరావు తదితరులు పాల్గొని సేవలందించారు.

హనుమాన్‌జంక్షన్: నాగుల చవితి పర్వదినంను ప్రజలు భక్తి శ్రద్ధలతో శని వారం జరుపుకున్నారు. వ్యవసాయ క్షేత్రాల్లో నెలకొని ఉన్న పుట్టలు వద్ద ప్రజలు పూజలు నిర్వహించి నాగేంద్రస్వామి కొలిచారు. స్థాని క నూజివీడు రోడ్డులోని వేంకటేశ్వర ఆలయం, బాపులపాడు శివాలయంలో సుబ్రహ్మణ్యేశ్వరస్వామి విగ్రహానికి అభిషే కాలు ఘనంగా జరిపారు. బాపులపాడు హైస్కూల్ సమీపంలోని నాగేంద్ర స్వామి మందిరంలో కూడా నాగుల చవితిని జరిపారు.

హనుమాన్‌జంక్షన్‌రూరల్ : భూమి లోపల నివశిస్తూ పంటలకు నష్టం చేసే క్రిమికీట కాదులను సంహరిస్తూ పరోక్షంగా రైతుకు సహకరించే పాములను కృతజ్ఞతతో ఆరాధించడమే నాగుల చవితి ముఖ్య ఉద్దేశమని అర్చకులు శ్యామ్, వేణు వివరించారు. బాపులపాడు మండల వ్యాప్తంగా శనివారం నాగుల చవితి పండుగను భక్తిశ్రద్ధలతో నిర్వహించారు. మహిళలు కుటుంబసభ్యులతో కలిసి పొలాలకు వెళ్లి పుట్టలకు పూజలు చేశారు. కొత్తపల్లిలోని నాగేంద్రస్వామి ఆలయంలోని పుట్టలకు భక్తులు ప్రత్యేక పూజ నిర్వహించారు. పెరికీడు ముక్తేశ్వరస్వామి దేవస్థానంలో గల నాగశిలకు అర్చకులు ప్రత్యేక పూజలు నిర్వహించారు. అధికసంఖ్యలో భక్తులు, మహిళలు పాల్గొన్నారు. కానుమోలు శివారులోని నాగేంద్ర సహిత హనుమాన్ ఆలయంలో అర్చకుడు రంగాచారి ఆధ్వర్యంలో పొట్లూరి సీతారాంప్రసాద్, పవన్ దంపతులు ప్రత్యేక అభిషేక పూజలు నిర్వహించారు. ఆరుగొలను, తిప్పనగుంట, వీరవల్లి, ఉమామహేశ్వరపురం, తదితర గ్రామాల్లో నాగులచవితి పూజలు భక్తిశ్రద్ధలతో నిర్వహించారు.



కేసరపల్లి ఉమ్మడి నాగేంద్ర క్షేత్రంలోని పుట్టలో పాలు పోస్తున్న మహిళలు







జంక్షన్‌లో పుట్టకు పూజలు చేస్తున్న భక్తులు.. కొత్తపల్లిలోని నాగేంద్రస్వామి ఆలయంలో.. ఉయ్యూరులో ఆవుపాలు పంపిణీ చేస్తున్న దాతలు

జంక్షన్‌లో మెగా వైద్యశిబిరం 29న

హనుమాన్‌జంక్షన్, అక్టోబరు 25 (ఆంధ్రజ్యోతి): జంక్షన్ లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో ఈ నెల 29న స్థానిక లయన్స్‌క్లబ్ ఆవరణలో ఉచిత మెగా వైద్యశిబిరం నిర్వహిస్తున్నట్లు క్లబ్ అధ్యక్షు డు రమేష్ చక్రవర్తి శనివారం ఒక ప్రకటనలో తెలిపారు. మెడీవ్యాలీ మల్టీస్పెషాలిటీ ఆసుపత్రి ఆధ్వర్యంలో షుగర్, బీపీ, గుండె, ఊపిరితిత్తులు, ఇఎన్‌టీ, ఎముకలకు సంబంధించిన రోగ నిర్ధారణ పరీ క్షలు జరిపి ఉచితంగా మందులు అందజేస్తున్నట్లు పేర్కొన్నారు. విజయవాడ హెచ్‌సీజీ వారి సహకారంతో కేన్సర్ పరీక్షలు, గుడివాడ లయన్స్ నేత్ర ఆసుపత్రి వారి సౌజన్యంతో కంటి శుక్లం పరీ క్షలు జరిపి ఆపరేషన్లు ఉచితంగా చేస్తారన్నారు. ఎన్టీఆర్ ట్రస్ట్, మెడీవ్యాలీ ఆసుపత్రి సహకారంతో రోగులకు మందులను ఉచితంగా అందించడం జరుగుతుందని తెలియజేశారు.

భూసార పరీక్షలపై అవగాహన

పెనమలూరు, అక్టోబరు 25 (ఆంధ్రజ్యోతి) : మండలంలోని పెదపులిపాకలో వ్యవసాయశాఖ ఆధ్వర్యంలో భూసా ర పరీక్షల ఆవశ్యకతపై రైతులకు అవగాహన కల్పించారు. ప్రతి రైతూ భూసార పరీక్షలు చేయించుకోవాలని, దీనివల్ల భూమికి ఏ పోషకం అవసరమో అంత నిష్పత్తిలో వాడుకోవచ్చని వ్యవసాయాధికారిణి శైలజ తెలిపారు. త ద్వారా ఎరువులు అవసరమయిన మేరకు ఉపయోగిస్తూ రైతులు ఖర్చు తగ్గించుకోవచ్చని తెలిపారు. కార్యక్రమంలో జిల్లా వనరుల కేంద్రం శాస్త్రవేత్తలు పద్మజ, శ్రీనివాస్, జ్యోతి రమణి తదితరులు పాల్గొన్నారు.

రాష్ట్ర దూదేకుల సంక్షేమ, అభివృద్ధి

కార్పొరేషన్ డైరెక్టర్‌గా షేక్ బాలాజీ

పెనమలూరు, అక్టోబరు 25 (ఆంధ్రజ్యోతి) : రాష్ట్ర దూదేకుల సంక్షేమ, అభివృద్ధి కార్పొరేషన్ డైరెక్టర్‌గా దూదేకుల సంఘ రాష్ట్ర ఉపా ధ్యక్షుడు షేక్ బాలాజీని ప్రభుత్వం నియమించింది. ఈ సందర్భంగా షేక్ బాలాజీ మాట్లాడుతూ, కార్పొరేషన్ అభివృద్ధికి తాను శాయశక్తులా కృషి చేస్తానన్నారు. సీఎం చంద్రబాబు, మంత్రి లోకేష్, చైర్మన్ నాగుల్‌మీరాకు కృతజ్ఞతలు తెలిపారు.

తుపాను పట్ల అప్రమత్తంగా ఉండాలి

హనుమాన్‌జంక్షన్, అక్టోబరు 25 (ఆంధ్రజ్యోతి) : మొంథా తుపాను పొంచి ఉన్న నేపథ్యంలో గ్రామాల్లో ప్రజలు, రైతులు అప్రమత్తంగా ఉండేలా చర్యలు తీసుకోవడంతో పాటు మండల, గ్రామస్థాయి అధికారులు ప్రజలకు అందుబాటులో ఉం డాలని బాపులపాడు తహసీల్దార్ బి.మురళీకృష్ణ తెలిపారు. శని వారం బాపులపాడు మండల పరిషత్ కార్యాలయంలో ముంథా తుపానుపై మండలస్థాయి, గ్రామ సచివాలయం, ఇంజనీరింగ్ అసిస్టెంట్లు అధికారులు సిబ్బందికి ముందస్తు కార్యాచరణపై ఎంపీడీవో కె.జోగేశ్వరరావు ఆధ్వర్యంలో సదస్సు నిర్వహించారు. రైతులు తమ పంటలను కాపాడుకునే విధంగా చర్యలు చేపట్టాల ని సూచించారు. సమావేశంలో ఈవోపీఆర్డీ లక్ష్మయ్య పాల్గొన్నారు.

ఉయ్యూరు : బంగాళాఖాతంలో ఏర్పడిన తుఫాన్ ఆదివారం నాటికి అతి తీవ్ర తుఫానుగా మారి బుధవారానికి మచిలీపట్నం కోనసీమ జిల్లాల మధ్య తీరం దాటే అవకాశం ఉన్నందున మం డల అధికారులు, ప్రజలు అప్రమత్తంగా ఉండాలని తహసీల్దార్ విజ్ఞప్తి చేశారు. వరద ముంపు ప్రాంతాలను గుర్తించి ప్రజలను అప్రమత్తం చేయాలని తెలిపారు.

ఉంగుటూరు: మొంథా తుపాను హెచ్చరికల నేపథ్యంలో మండల అధికార యంత్రాంగం అప్రమత్తంగా వుండాలని, ఎప్పటికప్పుడు పరిస్థితిని సమీక్షిస్తూ ముందస్తు జాగ్రత్తలు తీసుకోవాలని తహసీల్దార్ జాలాది విమలకుమారి అన్నారు. ఈనెల 27, 28, 29 తేదీల్లో తుఫాన్ ముప్పు పొంచి వున్న దృష్ట్యా చేపట్టాల్సిన చర్యలపై శనివారం స్థానిక తహసీల్దార్ కార్యాలయంలో అన్ని శాఖల అధికారులతో సమీక్షా సమావేశం నిర్వహించారు. ఎంపీడీవో ఇ.సత్యకుమార్, అన్ని శాఖల అధికారులు పాల్గొన్నారు.



సమావేశంలో మాట్లాడుతున్న తహసీల్దార్ విమలకుమారి

ధాన్యం సేకరణకు మిల్లర్లు సహకరించాలి

ఉంగుటూరు, అక్టోబరు 25 (ఆంధ్రజ్యోతి): ధాన్యం సేకరణకు మిల్లర్లు సహకరించాలని తహసీల్దార్ జాలాది విమలకుమారి అన్నారు. సార్వా ధాన్యం సేకరణకు మిల్లర్లను సమాయత్తం చేసే ప్రక్రియలో భాగంగా శనివారం స్థానిక తహసీల్దార్ కార్యాలయంలో వ్యవసాయశాఖ, రెవెన్యూశాఖల ఆధ్వర్యంలో మిల్లర్లు, వీఏఏలకు సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా తహసీల్దార్ మాట్లాడుతూ, నవంబరు 15నుంచి మండలంలో ఖరీఫ్ వరి కోతలు ప్రారంభమవుతాయన్నారు. రైతులను ఇబ్బంది పెట్టకుండా మిల్లులకు వచ్చిన ధాన్యాన్ని వెంటనే దిగుమతి చేసుకోవాలన్నారు. ఏఈవో బి.దుర్గానాగేశ్వరరావు, ఆర్‌ఐ బి.సూర్యకాంతి, ఉంగుటూరు, తేలప్రోలు, వేంపాడు, ఇందుపల్లి, మానికొండ, తరిగొప్పల మిల్లర్లు సంతోష్, రాఘవ, ప్రసాద్, నాగరాజు, శేఖర్, పాల్గొన్నారు.



సీఎం సహాయనిధి ఎల్వోసీ పత్రాన్ని అందిస్తున్న ఎమ్మెల్యే బోడె ప్రసాద్

సహాయనిధి ఎల్వోసీ పత్రం అందజేత

పెనమలూరు, అక్టోబరు 25 (ఆంధ్రజ్యోతి) : తాడిగడపకు చెందిన ఆరేపల్లి ప్రసాదరావు వైద్య ఖర్చుల నిమిత్తం పోరంకి టీడీపీ కార్యాలయంలో రెండు లక్షల విలువైన ముఖ్యమంత్రి సహాయనిధి ఎల్వోసీ పత్రాన్ని అతని కుటుంబ సభ్యులకు ఎమ్మెల్యే బోడె ప్రసాద్ అందజేశారు. ఈ కార్యక్రమంలో టీడీపీ కూటమి నేతలు అనుమోలు ప్రభాకరరావు, కోయ ఆనంద్‌ప్రసాద్, దేవినేని రాజా, చెన్నుపాటి శ్రీనివాస్, మేడసాని రత్నకుమారి, బొంగరాల అబ్రహాం తదితరులు పాల్గొన్నారు.



కొత్తపల్లిలోని పొట్టకాయగుంట చెరువులో సాగర్ జలాలకు పూజ నిర్వహిస్తున్న ఆళ్ల గోపాలకృష్ణ, దయాల రాజేశ్వరరావు, సత్యనారాయణ

సాగర్‌జలాలతో చెరువులకు జలకళ

హనుమాన్‌జంక్షన్‌రూరల్, అక్టోబరు 25 (ఆంధ్రజ్యోతి) : కూటమి ప్రభుత్వం ముందుచూపుతో కూడిన సహకారం వల్లే నాగార్జునసాగర్ ఎడమ కాలువ 3వజోన్ పరిధిలోని ఆయుకట్టు గ్రామాల్లోని చెరు వులు నిండుకుండల్లా జలకళను సంతరించుకుంటున్నాయని ఎన్ఎస్‌ఎల్సీ ప్రాజెక్ట్ కమిటీ వైస్ చైర్మన్ ఆళ్ల గోపాలకృష్ణ అన్నారు. కొత్తపల్లిలోని పొట్టకాయగుంట చెరువులో చేరుతున్న సాగర్ వరదజలాలలకు శనివారం రైతులు, టీడీపీ నాయకులతో కలిసి ప్రత్యేక పూజ నిర్వహించారు. సాగర్ జలాలను వృథా కానివ్వకుండా చెరువులను నింపుకోవాలని సూచించారు. దీని వల్ల భూగర్భజలాల పెంపొందించు కోవచ్చన్నారు. ఎమ్మెల్యే యార్లగడ్డ వెంకట్రావు కృషితో ఆయుకట్టు చివరి గ్రామాలకు కూడా సాగర్ వరదజలాలు అందేలా చర్యలు తీసుకోవడం జరిగిందన్నారు. మడిచర్ల డీసీ పరిధిలోని వేల్పుచర్ల, మడిచర్ల, కొక్కిరపాడు, భోగాపురం నీటిసంఘాల పరిధిలోని చెరువును ఇంకా సాగర్ జలాలతో నింపాల్సిఉన్నందున ఎగువన ఉన్న ఆయుకట్టు రైతులు సహకరించాలని విజ్ఞప్తి చేశారు. ప్రస్తుతం తుఫాన్ హెచ్చరిక నేపథ్యంలో స్థానిక రైతులు నీటి వృథాను అరికట్టేలా చెరువు కట్టను బలోపేతం చేసుకుంటూ తగుజాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఎన్ఎస్‌పీ డిప్యూటీ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ వీఎస్‌డీ జయరాజు, మడిచర్ల డీసీ చైర్మన్ దేవినేని సత్యనారాయణ, రాష్ట్ర మాల కార్పొరేషన్ డైరెక్టర్ దయాల రాజేశ్వరరావు, టీడీపీ కొత్తపల్లి అధ్యక్షుడు వల్లూరిపల్లి నాని, బిళ్లనపల్లి నీటి సంఘ అధ్యక్షుడు కాకుమాను గోపి, పల్నాటి భాస్కరరావు, అక్కినేని రవికుమార్, కోరం దానియేలు పాల్గొన్నారు.

చరిత్ర పుటల్లోకి ఫిల్మ్ చాంబర్?

30 ఏళ్ల భవనాల కూల్చివేతకు రంగం సిద్ధం.. భారీ వాణిజ్య భవనం నిర్మాణానికి కసరత్తు

- లీజు ముగియకుండానే ఖాళీ ప్రయత్నం
- ఎలాగైనా అడ్డుకుంటామన్న మెజార్టీ సభ్యులు
- మొత్తం భవనం ఇండస్ట్రీకే వాడాలి: సురేశ్‌బాబు

(సినిమా డెస్క్)

గత మూడు దశాబ్దాలుగా జూబ్లీహిల్స్‌లోని ఫిల్మ్ చాంబర్ భవనం తెలుగు సినీ పరిశ్రమకు ఒక చిరునామాగా మారింది. అక్కడే నిర్మాతల మండలి, నిర్మాతల కోసం నిర్మించిన గదులు, రిక్రియేషన్ క్లబ్ మొదలైనవన్నీ ఉన్నాయి. ఈ ప్రాంతంలో కొందామంటే గజం భూమి దొరకదు. అలాంటిది ఎకరంపైనే విస్తీర్ణంలో ఉన్న ఫిల్మ్ చాంబర్ భవనాలపై కొందరి కన్ను పడింది. అక్కడున్న నిర్మాణాలన్నీ కూల్చేసి, బహుళ అంతస్తుల భవనం కట్టాలని వారు సంకల్పించారు. అయితే, తెలుగు సినీ పరిశ్రమకు వారసత్వంగా వస్తున్న చాంబర్ భవనాలను కూల్చొద్దని మెజారిటీ సభ్యులు కోరుకుంటున్నారు. వీరి విన్నపాలు వినకుండా ఫిల్మ్‌నగర్ కోఆపరేటివ్ హౌసింగ్ సొసైటీ... ఫిల్మ్ చాంబర్ పాలక మండలిలో తమకు అనుకూలంగా ఉన్న కొందరితో కలిసి ఏకపక్షంగా భవనాలను కూల్చేందుకు రంగం సిద్ధం చేసింది. చాంబర్ పాలకమండలి గడువు ముగిసినా ఎన్నికలు జరపకుండా ఎప్పటికప్పుడు వాయిదా వేయడానికి కారణం కూడా కొత్త పాలకమండలి వస్తే బహుళ అంతస్తుల భవనం ప్రతిపాదనకు ఎక్కడ అడ్డం పడుతుందోనన్న భయంతోనే అని సభ్యులు ఆరోపిస్తున్నారు.

తొలి అడుగులు

మూడు దశాబ్దాల క్రితం తెలుగు సినీ పరిశ్రమ హైదరాబాద్‌కు తరలి వస్తున్న సమయంలో సినీ పరిశ్రమలో పని చేసే వారికి ఇళ్ల స్థలాల అవసరాల కోసం ఫిల్మ్‌నగర్ సహకార హౌసింగ్ సొసైటీ ఏర్పడింది. అదే సమయంలో నిర్మాతలు, దర్శకులు, డిస్ట్రిబ్యూటర్స్ ఎగ్జిబిటర్ల వాణిజ్య అవసరాల కోసం భవంతులు అవసరమయ్యాయి. జి.హనుమంత రావు, రమేష్ ప్రసాద్, రామానాయుడు, వి.బి.రాజేంద్రప్రసాద్, డి.వి.ఎస్ రాజు, ఎం.ఎస్.రెడ్డి, సత్యచిత్ర సూర్యనారాయణ మొదలైన సినీ ప్రముఖులు ఉమ్మడిగా చేసిన విజ్ఞప్తి మేరకు హౌసింగ్ సొసైటీ రిక్రియేషన్ కోసం ఉద్దేశించిన భూమిలో కొంత చాంబర్‌కు లీజుకు ఇచ్చింది. ఇందులోనే చాంబర్ కొన్ని భవనాలు నిర్మించింది. నిర్మాణానికి సినీ ప్రముఖులు కూడా కొంత విరాళం ఇచ్చారు. అప్పట్లోనే 1.16 కోట్ల రూపాయల ఖర్చు అయిందని అంచనా. తర్వాత నాలుగేళ్లకు నిర్మాతల మండలికి, మరో 8 మంది నిర్మాతలకు హౌసింగ్ సొసైటీ మరికొంత భూమి ఇచ్చి లీజు ఒప్పందాలు కుదుర్చుకుంది. ప్రముఖ నిర్మాత వి.బి.రాజేంద్ర ప్రసాద్ కొండ మీద ఉన్న స్థలంలో దేవాలయాన్ని కూడా నిర్మించారు. ఇలా ఈ స్థలమంతా సినిమా ఇండస్ట్రీకి కేంద్ర బిందువుగా మారింది.

లీజు పూర్తయిందని..

ఈ భూమిని 30 సంవత్సరాలకు లీజుకు ఇచ్చారు. ఇది వచ్చే ఏడాది ముగుస్తుంది. నిర్మాతల మండలికి, నిర్మాతలకు ఇచ్చిన లీజులు మాత్రం 2030 దాకా ఉన్నాయి. ఇక్కడ భూముల ధరలు ఆకాశానికి అంటిన నేపథ్యంలో హౌసింగ్ సొసైటీ మొత్తం భూమిని స్వాధీనం చేసుకొని బహుళ అంతస్తుల భవనాన్ని కట్టాలనే ప్రతిపాదన తెచ్చింది. స్థలంలో చాంబర్, నిర్మాతల మండలి కార్యాలయాలు ఉన్నందున వారి అంగీకారం కోసం ఏడాదిగా చాంబర్‌లో, నిర్మాతల మండలిలలో చర్చలు జరుగుతున్నాయి. అయితే, దీనిపై సభ్యుల్లో భిన్నాభిప్రాయాలు నెలకొన్నాయి. తెలుగు సినీ పరిశ్రమకు ల్యాండ్‌మార్క్‌గా ఉన్న భవనాలను తీసేయడాన్ని మెజారిటీ సభ్యులువ్యతిరేకించటం మొదలపెట్టారు. చర్చలు కొనసాగుతుండగానే చాంబర్ పాలక వర్గంలో కొందరు హౌజింగ్ సొసైటీతో చేతులు కలిపి కూల్చివేతకు అనుకూలంగా పావులు కదిపారని వార్తలు గుప్పుమన్నాయి. చాంబర్ అద్దెకు ఇచ్చిన షాపులను, బ్యాంకును ఖాళీ చేయించడం అనుమానాలను బలపరిచింది. ఏం జరుగుతుందో తెలుసుకొనే ప్రయత్నం సభ్యులు చేస్తుంటే చాంబర్ పాలక మండలి నుంచి ఎటువంటి స్పందనా రాలేదు. '30 ఏళ్ల కిందట తరలివచ్చిన సినిమా పరిశ్రమకు ఈ భవనం సంకేతం. దీన్ని కూల్చటానికి మేము ఒప్పుకోం. అవసరమైతే కోర్టుకు వెళ్తాం" అని చాంబర్ సభ్యుడొకరు చెప్పారు.



ఆఫర్‌లు ఇస్తున్నారు

నాకు 800 చదరపు అడుగుల ఆఫీసు ఉంది. రెండేళ్ల క్రితం దీనిని 20 లక్షలు వెచ్చించి పునఃనిర్మించుకున్నాను. సొసైటీ కమిటీలో ఒక సభ్యుడు వచ్చి, మీరు ఎందుకు అభివృద్ధిని ఆపుతున్నారు? మీకేం కావాలో చెప్పండి సెటిల్ చేస్తాం అన్నారు. నాలాగే ఇతరులకు కూడా ఇలాంటి ఆఫర్స్ ఇచ్చారు. కొందరు తీసుకున్నారని విన్నాను. సినీ ప్రముఖులందరూ విరాళాలు సేకరించి కట్టుకున్న భవంతులివి. నిర్మించి 30 ఏళ్లే అయ్యింది. ఎందుకు కూల్చేయాలి? అంగీకరించం.

- చాంబర్ వైస్ ప్రెసిడెంట్ అశోక్ కుమార్


భవనం సినీ పరిశ్రమకే ఉండాలి

పరిశ్రమ ఎదగడంలో భాగంగా మారిన భవంతులను కూలగొడతామంటే బాధగా ఉంది. మేము అభివృద్ధికి వ్యతిరేకం కాదు. ఈ రోజు ఫిల్మ్ నగర్ అంటే హైదరాబాద్‌కే ఐకాన్. సినీ పరిశ్రమకు కేంద్ర బిందువు. అక్కడ జరిగే ప్రతీ అభివృద్ధి కార్యక్రమంలో సినీ పరిశ్రమను భాగస్వామ్యం చేయాలి. సీఎం రేవంత్ హైదరాబాద్‌ను వినోద రంగానికిప్రపంచంలోనే కేంద్ర స్థానంగా మారుస్తామంటున్నారు. అలాంటప్పుడు ఇక్కడ ఎలాంటి భవంతులు కట్టినా అది తెలుగు పరిశ్రమకు ప్రతిష్టను తెచ్చేదిగా ఉండాలి. దానిలో పరిశ్రమ సంబంధిత కార్యక్రమాలు మాత్రమే నిర్వహించుకొనేలా ఉండాలి

- డి.సురేష్‌బాబు, ప్రముఖ నిర్మాత

చిత్రజ్యోతి
SINCE 1965

జటాధరుడికి జో లాలి



సుధీర్ బాబు, సోనాక్షి సిన్హా ప్రధాన పాత్రధారులుగా దర్శకద్వయం వెంకట్ కల్యాణ్, అభిషేక్ జైస్వాల్ తెరకెక్కించిన సూపర్ నేచురల్ మైథలాజికల్ థ్రిల్లర్ 'జటాధర'. జీ స్టూడియోస్, ప్రేరణ అరోరా సంస్థలు సమర్పిస్తున్న ఈ చిత్రాన్ని ఉమేశ్ కుమార్ బన్సల్, శివిన్ నారంగ్ నిర్మించారు. నవంబరు 7న తెలుగు, హిందీ భాషల్లో విడుదల కానుంది. ఇటీవలె విడుదలైన టీజర్, ట్రైలర్‌కు మంచి స్పందన లభించింది. తాజాగా మేకర్స్ 'జో లాలి జో...' అంటూ సాగే పాటను విడుదల చేశారు. శ్రీమాన్ కీర్తి సాహిత్యానికి రాజీవ్ రాజ్ అద్భుతమైన స్వరాలు సమకూర్చారు. పావని వాసా, రాజీవ్ రాజ్ మైమరిపించేలా ఆలపించారు.

శరవేగంగా చిత్రీకరణ



వరుణ్ తేజ్ కథానాయకుడిగా మేర్లపాక గాంధీ ఓ హారర్ కామెడీ చిత్రాన్ని తెరకెక్కిస్తోన్న విషయం తెలిసిందే. 'వీటీ15' అనేది వర్కింగ్ టైటిల్. యూవీ క్రియేషన్స్, ఫస్ట్ ఫ్రేమ్ ఎంటర్‌టైన్‌మెంట్ సంస్థలు భారీ బడ్జెట్‌తో నిర్మిస్తున్నాయి. వరుణ్ సరసన రితికా నాయక్ కథానాయికగా నటిస్తున్నారు. ప్రస్తుతం ఈ చిత్రం షూటింగ్ హైదరాబాద్‌లో శరవేగంగా జరుగుతోంది. వరుణ్ తేజ్, ప్రధాన తారాగణం పాల్గొంటున్న ఈ షెడ్యూల్‌లో కీలక సన్నివేశాలను చిత్రీకరిస్తున్నారు. 'వరుణ్ కెరీర్‌లోనే ఈ సినిమా ప్రత్యేకంగా ఉండబోతోంది. 'తొలిప్రేమ' తర్వాత వరుణ్- తమన్ కాంబినేషన్‌లో మరోసారి అదరగొట్టే ఆల్బమ్ రానుంది. ఈ చిత్రానికి సంబంధించిన మరిన్ని ఆసక్తికర అప్డేట్స్ త్వరలో ఇవ్వబోతున్నాం' అని మేకర్స్ తెలిపారు.



రష్మికకు అవార్డు ఖాయం

అల్లు అరవింద్

'ఈ 'ది గర్ల్ ఫ్రెండ్' చిత్రం కథను రాహుల్ నాలుగేళ్ల క్రితం చెప్పాడు. 'ఆహా'కు వెబ్ సిరీస్ చేయాలనే ప్లాన్‌లో ఉన్నాడు. కానీ, ఇలాంటి మంచి కథతో సినిమా చేస్తేనే బాగుంటుందని అనిపించింది. ఈ కథలో హీరోయిన్ క్యారెక్టర్ చాలా ఇంటెన్స్‌గా ఉంటుంది. అలాంటి పాత్రకు రష్మిక మాత్రమే న్యాయం చేయగలదు అని అనిపించింది. తను నాకు కూతురు లాంటిది. ఈ సినిమాలో నటనకు గాను రష్మికకు ఉత్తమ నటి అవార్డు రావడం ఖాయం' అని అన్నారు నిర్మాత అల్లు అరవింద్. రష్మిక మందన్న లీడ్ రోల్‌లో రాహుల్ రవీంద్రన్ తెరకెక్కించిన చిత్రం 'ది గర్ల్ ఫ్రెండ్'. దీక్షిత్ శెట్టి కథానాయకుడు. గీతా ఆర్ట్స్, ధీరజ్ మొగిలినేని ఎంటర్‌టైన్‌మెంట్స్ బేనర్లపై అల్లు అరవింద్ సమర్పణలో ధీరజ్ మొగిలినేని, విద్య కొప్పినీడి నిర్మించారు. నవంబరు 7న ప్రేక్షకుల ముందుకు రానుంది. ఈ సందర్భంగా శనివారం నిర్వహించిన వేడుకలో ట్రైలర్‌ని విడుదల చేశారు. రష్మిక మాట్లాడుతూ 'ఈ చిత్రం కథ విన్నప్పుడు ఇప్పటివరకూ ఇలాంటి ప్రేమ కథని మనం చూడలేదనిపించింది. మనందరి జీవితాల్లో ఇలాంటివి జరుగుతాయి కదా అని అనిపించింది. ఇందులో భూమా అనే పాత్రలో నటించాను. నా కెరీర్‌లో సరైన సమయంలో సరైన ఎంపిక ఈ ప్రాజెక్టు' అని అన్నారు. రాహుల్ రవీంద్రన్ మాట్లాడుతూ 'నేను విద్యార్థిగా హాస్టల్‌లో ఉండే రోజుల్లో అనుకున్న కథ ఇది. ట్రైలర్‌లో చూపించినట్లే సినిమా ఆద్యంతం మనసును కదిలించే భావోద్వేగాలతో ఉంటుంది. ధీరజ్ మొగిలినేని మాట్లాడుతూ 'రష్మిక లేకుంటే 'ది గర్ల్ ఫ్రెండ్' సినిమానే లేదు. దీక్షిత్ మాకు దొరికిన గొప్ప నటుడు. ఈ చిత్రం తర్వాత ఆయన టాలీవుడ్‌లో మరో పదేళ్లు వరుసగా సినిమాలు చేస్తారు' అని అన్నారు.

గుర్తుండిపోయే విజయం


ప్రదీప్ రంగనాథన్

"డ్యూడ్ సినిమా వంద కోట్ల వసూళ్లను అధిగమించింది. ప్రేక్షకుల ఆదరణ లేకపోతే ఇది సాధ్యమయ్యేది కాదు. గుర్తుండిపోయేలా అద్భుత విజయాన్ని అందించిన ఆడియన్స్‌కు కృతజ్ఞతలు. హౌస్‌ఫుల్ కలెక్షన్లతో సినిమా దూసుకుపోతోంది' అని అన్నారు హీరో ప్రదీప్ రంగనాథన్. ఆయన కథానాయకుడిగా, మమిత బైజు కథానాయికగా కీర్తీశ్వరన్ తెరకెక్కించిన చిత్రమిది. మైత్రీ మూవీ మేకర్స్ బేనర్‌పై వై. రవిశంకర్, నవీన్ యెర్నేని నిర్మించారు. ఇటీవలె సినిమా విడుదలై ప్రేక్షకాదరణతో థియేటర్లలో విజయవంతంగా ప్రదర్శితమవుతున్న సందర్భంగా చిత్రబృందం విజయోత్సవ వేడుకను నిర్వహించింది. చిత్ర దర్శకుడు కీర్తీశ్వరన్ మాట్లాడుతూ 'నా తొలి చిత్రం మైత్రీ బేనర్‌లో భారీ విజయాన్ని అందుకొన్నందుకు చాలా ఆనందంగా ఉంది. ఇంత గొప్పగా ఆదరించిన తెలుగు ప్రేక్షకులకు కృతజ్ఞతలు' అని అన్నారు. నిర్మాత వై.రవిశంకర్ మాట్లాడుతూ 'మా సినిమాకు తెలుగుతో పాటు తమిళంలోనూ అద్భుతమైన ఆదరణ దక్కుతోంది. మా సంస్థలో పరిచయమైన భరత్ కమ్మ, నితీష్ రానా, బుచ్చిబాబు సానా పెద్ద దర్శకులుగా ఎదిగారు. ఇప్పుడు అదే కేటగిరీలో కీర్తీశ్వరన్ చేరినందుకు ఆనందంగా ఉంది' అని అన్నారు.





బాలీవుడ్ హాస్యనటుడు సతీశ్ షా కన్నుమూత



బాలీవుడ్ వెండితెరపై హాస్యనటుడిగా తనదైన ముద్ర వేసిన సతీశ్ షా(74) శనివారం అనారోగ్యంతో కన్నుమూశారు. కొన్నాళ్లుగా ఆయన మూత్రపిండాలకు సంబంధించిన అనారోగ్య సమస్యలతో బాధపడుతున్నారు. ఇటీవలే కిడ్నీ మార్పిడి శస్త్రచికిత్స జరిగింది. అయినా ఆరోగ్య పరిస్థితి విషమించడంతో ముంబైలోని తన నివాసంలో తుది శ్వాస విడిచారు. ఆయన పూర్తి పేరు సతీశ్ రవిలాల్ షా. 1951లో ముంబైలో జన్మించారు. పుణేలోని ప్రతిష్ఠాత్మక ఫిల్మ్ అండ్ టెలివిజన్ ఇనిస్టిట్యూట్ ఆఫ్ ఇండియాలో నటనలో శిక్షణ తీసుకున్నారు. హిందీ సినిమా చరిత్రలో అత్యుత్తమ హాస్య చిత్రాల్లో ఒకటిగా భావించే 'జానే భీ దో యారో' చిత్రంలో అవినీతిపరుడైన మున్సిపల్ కమీషనర్ డి మెల్లో పాత్రలో సతీశ్ నటన చిరస్మరణీయంగా నిలిచింది. అలాగే బాలీవుడ్ బ్లాక్‌బస్టర్స్ 'దిల్‌వాలే దుల్హనియా లేజాయేంగే, హమ్ ఆప్ కె హై కౌన్, మై హూనా, కల్ హో నా హో' లాంటి చిత్రాల్లో ఆయన సహాయ పాత్రల్లో అలరించారు. టీవీ రంగంలో సతీశ్ షా ప్రతిభను నిరూపించిన తొలి కార్యక్రమం 'యే జో హై జిందగీ'. ఈ హాస్య ధారావాహికలో 55 ఎపిసోడ్లలో 55 విభిన్న పాత్రలను పోషించి అరుదైన ఘనతను షా సాధించారు. 'సారాభాయ్ వర్సెస్ సారాభాయ్' షోలో అత్తాకోడళ్ల మధ్య తగవులు పెట్టే ఇంద్రవదన్ సారాభాయ్ పాత్రతో ఆయన బుల్లితెర ప్రేక్షకులకు చేరువయ్యారు. ఐదు దశాబ్దాల పాటు సాగిన ఆయన సుదీర్ఘ సినీ ప్రస్థానంలో 200కు పైగా సినిమాలు, పలు టీవీ సీరియల్స్‌లో నటించి ప్రేక్షకులను అలరించారు. 1982లో ఆయన ఫ్యాషన్ డిజైనర్ మధు షాను వివాహం చేసుకున్నారు.

భావోద్వేగ ప్రేమ గాథ



మిన్హాజ్ రుమి, యష్నా ముత్తులూరి ప్రధాన పాత్రధారులుగా అఖిల్ రాజ్ తెరకెక్కిస్తోన్న ప్రేమ కథా చిత్రం 'దేవ్-పారు'. ఏకే ప్రొడక్షన్స్ బేనర్‌పై అఖిల్ రాజు దర్శకత్వంలో లోడీ ఫాహద్ అలీఖాన్ నిర్మిస్తున్నారు. శనివారం నిర్వహించిన కారక్రమంలో 'నా ప్రాణమంతా..' అంటూ సాగే ప్రేమ గీతాన్ని దర్శకుడు కృష్ణ చైతన్య ఆవిష్కరించారు. ఈ గీతానికి ఓషో వెంకట్ స్వరాలందించగా, కాలభైరవ ఆలపించారు. దర్శకుడు మాట్లాడుతూ 'ఇది ఒక భావోద్వేగ ప్రేమ గాథ. యువతను బాగా ఆకట్టుకుంటుంది. మిన్హాజ్ అద్భుతంగా నటించాడు' అని చెప్పారు. మిన్హాజ్ రోమి మాట్లాడుతూ ' ఈ సినిమాలో ప్రేమ కథతో పాటు భావోద్వేగ సన్నివేశాలు, హాస్యం, వినోదం వంటి అన్ని హంగులూ ఉన్నాయి' అని అన్నారు. నిర్మాత అలీఖాన్ మాట్లాడుతూ 'కొత్త వారికి అవకాశం ఇవ్వాలనే తపన ఈ చిత్రంతో నెరవేరింది' అని పేర్కొన్నారు.





బ్రాయిలర్ ధరలు

అమరావతి (రూ.లలో)

బ్రాయిలర్ బర్డ్	140, 149, 160
చికెన్ విత్ స్కిన్	270
చికెన్ స్కిన్‌లెస్	280



నెక్ కోడిగుడ్డు ధర (100)

విజయవాడ జోన్ రైతు ధర రూ. 575

2 నుంచి వేంకటేశ్వరస్వామి పవిత్రోత్సవాలు

గుడివాడ, అక్టోబరు 25(ఆంధ్రజ్యోతి): జగన్నాథపురంలోని వేంకటేశ్వరస్వామి దేవస్థానంలో నవంబరు 2వ తేదీ నుంచి 5వ తేదీవరకు వార్షిక పవిత్రోత్సవాలు నిర్వహిస్తున్నామని దేవస్థాన కమిటీ సభ్యులు తెలిపారు. శనివారం పవిత్రోత్సవాల ఆహ్వాన పత్రికను ప్రజావేదికలో గిడ్డంగుల సంస్థ రాష్ట్ర ఛైర్మన్ రావి వెంకటేశ్వరరావుకు వారు అందించారు. భీమేశ్వరస్వామి, గౌరీశంకరస్వామి దేవస్థానాల్లో కార్తీకమాస దీక్ష, అభిషేకపూజా కార్యక్రమాలను నిర్వహిస్తున్నట్లు ఈవో కందుల వేణుగోపాలరావు తెలిపారు. ఈ కార్యక్రమంలో జనసేన నియోజకవర్గ ఇన్‌చార్జ్ బూరగడ్డ శ్రీకాంత్, టీడీపీ నాయకులు జగన్మోహనరావు, వాసే మురళి, దేవస్థాన కమిటీ ఛైర్మన్లు లింగం చిట్టిబాబు, పట్టపు చిన్న, నెరుసు చంద్రబోసు, ధర్మకర్తలు పాల్గొన్నారు.



గుడివాడ తహసీల్దార్ కార్యాలయం వద్ద సుబ్రహ్మణ్యేశ్వరస్వామి దేవస్థానం, ఆటోనగర్, గుడ్లవల్లేరు సిద్దేశ్వరస్వామి ఆలయం, మొవ్వలో నాగపుట్టల వద్ద పాలు పోస్తున్న భక్తులు

భక్తిశ్రద్ధలతో నాగుల చవితి

గుడివాడ/పామర్రు/తోట్లవల్లూరు/పెదపారుపూడి/నందివాడ/కూచిపూడి/గుడ్లవల్లేరు, అక్టోబరు 25 (ఆంధ్రజ్యోతి): నాగులచవితి పర్వదినాన్ని భక్తులు శనివారం భక్తిశ్రద్ధలతో జరుపుకొన్నారు. గుడివాడ తహసీల్దార్ కార్యాలయం వద్ద ఉన్న వల్లీ దేవసేన సమేత సుబ్రహ్మణ్యేశ్వరస్వామి దేవస్థానం, ఎన్టీఆర్ స్టేడియం వద్ద, పెద ఎరుకపాడులోని దేవాలయంలో, ఆటోనగర్ 5వ రోడ్డులోని శ్రీవల్లీదేవసేన సమేత బాల సుబ్రహ్మణ్యేశ్వరస్వామి ఆలయాల్లో భక్తులు వేలాదిగా తరలివచ్చి పుట్టలో పాలుపోసి మొక్కులు తీర్చుకున్నారు. గౌరీశంకరస్వామి దేవస్థానంలోని సుబ్రహ్మణ్యేశ్వరస్వామికి భక్తులు ప్రత్యేక పూజలు నిర్వహించారు. పామర్రు మండలం నెమ్మలూరు నాగేశ్వరస్వామి, స్థానిక శివాలయాల్లో భక్తులు ప్రత్యేక పూజలు చేశారు. తోట్లవల్లూరు లైన్ బజారు నాగేంద్రస్వామి గుడిలోని పెద్ద పుట్ట వద్ద ఉదయం నుంచి భక్తులు భారీగా తరలి వచ్చి నాగేంద్రస్వామికి పసుపు, కుంకుమ, అరటిపండు, పూలు, తమలపాకులు సమర్పించి పుట్టలో పాలుపోసి కోడిగుడ్లు వదిలారు. పి.బాబూరావు ఇంటివద్ద ఆలయంలో నాగేంద్రస్వామికి, కనకదుర్గమ్మ కాలనీ వద్ద నాగేంద్రస్వామికి భక్తులు పూజలు నిర్వహించారు. యాకమూరు, కనకవల్లి, ఐలూరు దేవస్థానం, తోట్లవల్లూరు వేణుగోపాలస్వామి దేవస్థానంలో పుట్టల వద్ద భక్తులు పూజలు నిర్వహించారు. పెదపారుపూడి, వెంట్రప్రగడ గ్రామాల్లోని నాగేంద్రస్వామి దేవాలయాల్లో స్వామిని భక్తులు దర్శించుకుని పూజలు చేశారు. వెంట్రప్రగడ గ్రామం గుడివాడ - విజయవాడ వెళ్లే రహదారి పక్కన ఉన్న నాగేంద్రస్వామి ఆలయం వద్ద భక్తులు నాగపుట్టలో పాలు పోశారు. నందివాడ, రుద్రపాక శివారు గాజులపాడులోని నాగేంద్రస్వామి దేవాలయాల్లో భక్తులు పుట్టలో పాలు పోసి స్వామికి పూజలు చేశారు. కుదరవల్లి, లక్ష్మీనరసింహాపురం, పోలుకొండ, తమిరిశ గ్రామాల్లో పుట్టల వద్దకు వెళ్లి పాలు పోసి పూజలు చేశారు. మొవ్వ, కూచిపూడి, పెదపూడి, చినముత్తేవి, నిడుమోలు, అయ్యంకి, కాజ, కోసూరు, మొవ్వపాలెం, పెడసనగల్లు గ్రామాల్లో వేకువజాము నుంచే భక్తులు గ్రామాల్లో ఉన్న నాగపుట్టల వద్దకు చేరుకుని పూజలు చేశారు. గుడ్లవల్లేరులో గంగాపార్వతీ సమేత సిద్ధేశ్వరస్వామి ఆలయంలోని పుట్టలో, రమాసహిత సత్యనారాయణ స్వామి ఆలయ ప్రాంగణంలోని పుట్టలో, డోకిపర్రులో పురాతన నాగేంద్రస్వామి ఆలయంలో, కుచికాయలపూడి నాగేంద్రస్వామి ఆలయంలోని పుట్టల్లో భక్తులు పాలుపోసి పూజలు నిర్వహించారు. గుడ్లవల్లేరు సిద్ధేశ్వరస్వామి ఆలయంలోని సుబ్రహ్మణ్యేశ్వరస్వామి ఆలమంలో సుబ్రహ్మణ్యేశ్వరుడికి అభిషేకాలు నిర్వహించారు.



తోట్లవల్లూరులో నాగేంద్రస్వామి గుడిలో పుట్ట వద్ద పూజలు చేస్తున్న భక్తులు



పామర్రులో..



గాజులపాడులో..

సురక్ష యాప్ బ్రోచర్ ఆవిష్కరణ

గుడివాడ, అక్టోబరు 25 (ఆంధ్రజ్యోతి): రాష్ట్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన ఎక్సైజ్ సురక్ష యాప్ ద్వారా మద్యం నాణ్యతను తెలుసుకోవచ్చునని గిడ్డంగుల సంస్థ రాష్ట్ర ఛైర్మన్ రావి వెంకటేశ్వరరావు పేర్కొన్నారు. శనివారం గౌరీశంకరపురంలోని సెంట్రల్ వైన్స్ మద్యం షాపుల వద్ద మద్యం నాణ్యతను తెలుసుకునే యాప్ బ్రోచర్‌ను ఆయన ఆవిష్కరించారు. మద్యం దుకాణాలు, బార్ అండ్ రెస్టారెంట్లలో విక్రయించే మద్యం సీసాలపై ఉన్న క్యూఆర్ కోడ్‌ను సురక్ష యాప్ ద్వారా స్కాన్ చేసి కొనుగోలు చేయాలన్నారు. యాప్‌ను డౌన్‌లోడ్ చేసుకునే విధానంపై అవగాహన కల్పిస్తున్నట్లు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో జనసేన నియోజకవర్గ ఇన్‌చార్జ్ బూరగడ్డ శ్రీకాంత్, ఎక్సైజ్ సి.ఐ పి.వెంకటరమణ, ఎస్.ఐ పి.హేమ సుస్మిత, సిబ్బంది పాల్గొన్నారు.



గుడివాడలో యాప్ బ్రోచర్‌ను ఆవిష్కరిస్తున్న గిడ్డంగుల సంస్థ రాష్ట్ర ఛైర్మన్ రావి వెంకటేశ్వరరావు

నాణ్యమైన మద్యం అందించేందుకే సురక్ష యాప్

గుడివాడ రూరల్, అక్టోబరు 25 (ఆంధ్రజ్యోతి): వినియోగదారులకు నాణ్యమైన మద్యం అందించాలనే ఉద్దేశ్యంతో నకిలీని గుర్తించే సురక్ష యాప్‌ను రాష్ట్ర ప్రభుత్వం రూపొందించిందని, ఈ యాప్ ద్వారా క్యూఆర్ కోడ్ స్కాన్ చేస్తే నకిలీదా? ఒరిజినల్‌దా అని తెలుసుకోగలమని టీడీపీ మండల అధ్యక్షుడు వాసే మురళీ తెలిపారు. ఆయన శనివారం బ్రోచర్‌ను ఆవిష్కరించారు.



యాప్ బ్రోచర్‌ను ఆవిష్కరిస్తున్న టీడీపీ మండల అధ్యక్షుడు వాసే మురళీ



నూతన షోరూమ్‌ను ప్రారంభిస్తున్న రీజినల్ సేల్స్ మేనేజర్ రేణు వర్గీస్

ఎంఆర్ఎఫ్ టైర్స్ షోరూం ప్రారంభం

గుడివాడ, అక్టోబరు 25(ఆంధ్రజ్యోతి): పట్టణంలో ఎంఆర్ఎఫ్ టైర్స్ జోన్ సేల్స్ అండ్ సర్వీస్ షోరూమ్‌ను శనివారం ఎంఆర్ఎఫ్ రీజినల్ సేల్స్ మేనేజర్ రేణు వర్గీస్, మేనేజింగ్ డైరెక్టర్ ఈశ్వర్ ప్రారంభించారు. వేగంగా అభివృద్ధి చెందుతున్న గుడివాడలో కస్టమర్ల సౌకర్యార్థం ఎంఆర్ఎఫ్ టీ అండ్ ఎస్ షోరూంను ఏర్పాటు చేశామని, వినియోగదారులు సద్వినియోగం చేసుకోవాలని రేణు కోరారు. ఈ కార్యక్రమంలో గిడ్డంగుల సంస్థ రాష్ట్ర ఛైర్మన్ రావి వెంకటేశ్వరరావు, జనసేన ఇన్‌చార్జ్ బూరగడ్డ శ్రీకాంత్, ఆర్‌కే టైర్స్ జోన్ యాజమాన్యం రాజేష్, రవికాంత్, టీడీపీ నాయకుడు జగన్మోహనరావు తదితరులు పాల్గొన్నారు.



తోట్లవల్లూరు లంకలో వరదకు చనిపోయిన పసుపు తోట వివరాలు నమోదు చేస్తున్న సిబ్బంది

511 హెక్టార్లలో ఉద్యాన పంటలకు నష్టం

తోట్లవల్లూరు, అక్టోబరు 25 (ఆంధ్రజ్యోతి): ఈనెలలో వచ్చిన కృష్ణానది వరదకు మండలంలోని లంకల్లో 986 మంది రైతులకు చెందిన 511 హెక్టార్లలో ఉద్యాన పంటలకు నష్టం జరిగిందని ఇన్‌చార్జి ఉద్యానాధికారిణి మానస, వ్యవసాయాధికారిణి జి.శ్రీదేవి శనివారం తెలిపారు. ఈనెల మొదటి వారంలో వచ్చిన వరదకు తోట్లవల్లూరు, వల్లూరుపాలెం, ఐలూరు, భద్రిరాజుపాలెం, చాగంటిపాడు, దేవరపల్లి, పాములలంక, రొయ్యూరు గ్రామాల్లోని లంకల్లో పల్లపు ప్రాంతాల్లో ఉద్యాన పంటలకు నష్టం జరిగిందని, గ్రామ వ్యవసాయ సహాయకులు, వీఆర్‌ఏలు లంకల్లో పర్యటించి పంటల నష్టాన్ని నమోదు చేశారని తెలిపారు. ఈ పంటల నష్టం జాబితాను ఉన్నతాధికారులకు పంపించామని పేర్కొన్నారు.

రోడ్డు మార్జిన్లలో జనరేటర్ల తొలగింపు

గుడ్లవల్లేరు, అక్టోబరు 25 (ఆంధ్రజ్యోతి): గ్రామ పంచాయితీ పరిధిలో ఆర్ అండ్ బీ జాతీయ రహదారి మార్జిన్‌లో నెలల తరబడి నిలిపి ఉంచిన జనరేటర్లను శనివారం గుడ్లవల్లేరు శానిటరీ ఇన్‌స్పెక్టర్లు, సిబ్బంది తొలగించారు. కొన్నేళ్లుగా జనరేటర్లను రహదారి వెంబడి వదిలేయడం వల్ల రాత్రి సమయాల్లో ప్రమాదాలకు కారణం అవుతున్నాయని పలు ఫిర్యాదులు పంచాయతీకి వచ్చాయి. యజమానికి గతంలోనే పలు సార్లు నోటీసులు ఇచ్చినా తొలగించలేదని పంచాయతీ శానిటరీ ఇన్‌స్పెక్టర్ పవన్‌కుమార్ తెలిపారు.



గుడ్లవల్లేరులో ఆర్ అండ్ బీ రహదారి వెంబడి నిలిపి ఉంచిన జనరేటర్లను తొలగిస్తున్న పంచాయతీ సిబ్బంది

పేకాట ఆడుతున్న ఆరుగురి అరెస్టు

కూచిపూడి, అక్టోబరు 25 (ఆంధ్రజ్యోతి): పెదముత్తేవి గ్రామంలో పేకాట ఆడుతున్న ఆరుగురిని అదుపులోకి తీసుకుని వారి నుంచి రూ.800 స్వాధీనం చేసుకున్నట్లు ఎస్ఐ కె.ఎన్.విశ్వనాథ్ తెలిపారు. నిందితులను కోర్టులో హాజరుపరుస్తామన్నారు. అసాంఘిక కార్యక్రమాలకు పాల్పడే వ్యక్తులపై కఠిన చర్యలు తీసుకుంటామని ఆయన హెచ్చరించారు.

తుఫాన్ గండం..ఆందోళనలో రైతులు

తోట్లవల్లూరు, అక్టోబరు 25 (ఆంధ్రజ్యోతి): ఈ నెల 22 నుంచి కురిసిన భారీ వర్షాలకు మండలంలో పలుచోట్ల వరిచేలు స్వల్పంగా దెబ్బతిన్నాయి. శనివారం పొడి వాతావరణం ఏర్పడి ఎండ కాయటంతో రైతులు, ప్రజలు వాన ముసురు నుంచి తేరుకున్నారు. మళ్లీ మరొక వాయుగుండం ఏర్పడి మొంథా తుపానుగా మారనుందని ప్రసారమాధ్యమాల ద్వారా తెలుసుకున్న రైతులు ఆందోళన చెందుతున్నారు. వరిచేలు కంకులు తయారై ఉన్నాయని, మరో నెలలో పంట చేతికి వస్తుందని ఆశిస్తుంటే తుపాను గండం నిద్ర లేకుండా చేస్తోందని రైతులు చెబుతున్నారు. భారీ గాలులతో వర్షాలు కురిస్తే వరి చేలకు తీవ్ర నష్టం వాటిల్లుతుందని, తుపాను గండం నుంచి తప్పించాలని దేవుళ్లను వేడుకుంటున్నారు.



తోట్లవల్లూరులో నేలకొరిగిన వరిచేను

అధికారులందరూ అప్రమత్తంగా ఉండాలి

నందివాడ, అక్టోబరు 26 (ఆంధ్రజ్యోతి): మొంథా తుఫాన్ కారణంగా మండలంలోని అధికారులంతా అప్రమత్తంగా ఉండాలని, తప్పనిసరిగా మండలంలోనే అందుబాటులో ఉండాలని ఎంపీడీవో మల్లేశ్వరి, తహసీల్దార్ గురుమూర్తిరెడ్డి సూచించారు. శనివారం తహసీల్దార్ కార్యాలయంలో వివిధ శాఖల అధికారులతో వారు అత్యవసర సమావేశం నిర్వహించారు. ఈనెల 26, 27, 28, 29 తేదీల్లో మండలంలోని ప్రభుత్వ శాఖల అధికారులు గ్రామాల్లో ముందు జాగ్రత్తలు తీసుకోవాలన్నారు. డీటీ కిషోర్, ఆర్ఐ గణేష్, వీఆర్వోలు, డ్రెయినేజీ, ఇరిగేషన్, వివిధ శాఖల అధికారులు పాల్గొన్నారు.

తుఫాన్‌పై ప్రజలను అప్రమత్తం చేయండి

గుడివాడ రూరల్, అక్టోబరు 25 (ఆంధ్రజ్యోతి): మొంథా తుఫాను రానున్నందున అప్రమత్తంగా ఉండాలని, ప్రజలకు అవగాహన కల్పించి వారినీ అప్రమత్తం చేయాలని అధికారులకు డీఎల్డీయే సునీత శర్మ ఆదేశించారు. శనివారం మండలంలోని కార్యదర్శులతో నిర్వహించిన సమావేశంలో ఆమె మాట్లాడారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో బి.వై.విష్ణు ప్రసాద్, డిప్యూటీ ఎంపీడీవో జి.శ్రీనివాసరావు పాల్గొన్నారు.

గర్భిణులు జాగ్రత్తగా ఉండాలి

గుడివాడ రూరల్: గుడివాడ, నందివాడ మండలాల అంగన్వాడీల పరిధిలోని గర్భిణులు జాగ్రత్తగా ఉండాలని ఐసీడీఎస్ ఇన్‌చార్జ్ సీడీపీవో పద్మావతి సూచించారు. శనివారం కార్యాలయంలో ఆమె మాట్లాడారు. తుఫాను హెచ్చరికల నేపథ్యంలో గర్భిణులు, బాలింతలు సురక్షిత ప్రాంతాలకు చేరాలని, మందులు దగ్గర ఉంచుకోవాలని సూచించారు. గర్భిణుల, బాలింతల ఇంటికి వెళ్లి అంగన్వాడీ కార్యకర్తలు వారికి అవగాహన కల్పిస్తున్నట్లు తెలిపారు. అంగన్‌వాడీ కార్యకర్తలకు సహకరించాలని ఆమె కోరారు.

కాల్‌సెంటర్ ఏర్పాటు

పెదపారుపూడి: మొంథా తుఫాన్ హెచ్చరికల నేపథ్యంలో మండల అధికారులంతా అప్రమత్తంగా ఉండాలని తహసీల్దార్ శ్రీనునాయక్ సూచించారు. శనివారం మండల పరిషత్ సమావేశ మందిరంలో నిర్వహించిన సమావేశంలో ఎంపీడీవో విమాదేవి మాట్లాడారు. మండల పరిషత్, తహసీల్దార్ కార్యాలయాల్లో కాల్ సెంటర్ ఏర్పాటు చేశామని తెలిపారు. ఎస్ఐ ప్రవీణ్ కుమార్ రెడ్డి, డిప్యూటీ ఎంపీడీవో వంగా శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

సహాయక చర్యలు చేపట్టండి

గుడ్లవల్లేరు: వాతావరణ శాఖ తుపాను హెచ్చరికల నేపథ్యంలో శనివారం సాయంత్రం మండల పరిషత్ కార్యాలయంలో మండలంలోని పలు శాఖల అధికారులతో ఎంపీడీవో మహమ్మద్ ఇమ్రాన్ అత్యవసర సమావేశం నిర్వహించారు. అధికారులు అప్రమత్తంగా ఉండాలని ఆయన సూచించారు. ప్రజలకు అవసరమైన సహాయక చర్యలు చేపట్టాలని ఆదేశించారు. ఈ కార్యక్రమంలో తహసీల్దార్ లోకరాజు, ఎస్ఐ ఎన్.వి.వి.సత్యనారాయణ తదితరులు పాల్గొన్నారు.

పోలియోపై అవగాహనా ర్యాలీ

గుడివాడ, అక్టోబరు 25(ఆంధ్రజ్యోతి): ప్రపంచ పోలియో దినోత్సవం సందర్భంగా రోటరీ క్లబ్ ఆఫ్ గుడివాడ ఆధ్వర్యంలో పట్టణ వీధుల్లో 'ఎండ్ పోలియో నవ్' అనే నినాదంతో అవగాహన ర్యాలీ నిర్వహించారు. శనివారం డాక్టర్ గురురాజు ప్రభుత్వ హోమియోపతి కళాశాల నుంచి ప్రారంభమైన ర్యాలీ నెహ్రూ చౌక్ వరకు వెళ్లి తిరిగి కళాశాలకు చేరుకుంది. ర్యాలీలో ప్రభుత్వ హోమియోపతి కళాశాల, ఆదిత్య డిగ్రీ కళాశాల, విద్యాలయ ఉన్నత పాఠశాలకు చెందిన విద్యార్థులు పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో రోటరీ క్లబ్ అధ్యక్షుడు యలమంచిలి నాగేశ్వరరావు, రోటేరియన్‌లు వై.రెడ్డియ్య చౌదరి, పి.రామకృష్ణ, హోమియోపతి కళాశాల అధ్యాపకులు పాల్గొన్నారు.



ప్రపంచ పోలియో దినోత్సవం సందర్భంగా రోటరీ క్లబ్ ఆఫ్ గుడివాడ ఆధ్వర్యంలో ర్యాలీ నిర్వహిస్తున్న క్లబ్ సభ్యులు, విద్యార్థులు

బ్రాయిలర్ ధరలు



అమరావతి	(రూ.లలో)
బ్రాయిలర్ బర్డ్	140, 149, 160
చికెన్ విత్ స్కిన్	270
చికెన్ స్కిన్‌లెస్	280

నెక్ కోడిగుడ్డు ధర (100)

విజయవాడ జోన్ రైతు ధర రూ. 575

నాడు - నేడు నిధుల దుర్వినియోగంపై విచారణ జరపాలి

మోపిదేవి, అక్టోబరు 25 (ఆంధ్రజ్యోతి): మోపిదేవిలోని బీసీ మత్స్యకారుల ఆశ్రమ పాఠశాలలో నాడు-నేడు నిధుల దుర్వినియోగంపై విచారణ జరపాలని అగ్నికుల క్షత్రియ సంఘం ఉపాధ్యక్షుడు కోలా బాలాజీ వర్మ, పొనమాల నాగాంజనేయులు డిమాండ్ చేశారు. శనివారం ఆశ్రమ పాఠశాలలో పనులను విద్యార్థుల తల్లి దండ్రులతో కలిసి వారు పరిశీలించారు. నాడు - నేడు కింద ఫేజ్-2లో రూ.50.99 లక్షలు మంజూరయ్యాయని, రూ.26 లక్షలు డ్రా చేసినట్లు ఉందని తెలిపారు. రూ.12 లక్షల పనులు ఇంజనీరింగ్ అధికారుల పర్యవేక్షణలో జరుగగా, మిగిలిన రూ.14 లక్షలు ఎవరు స్వాహా చేశారో ఉన్నతాధికారులు విచారణ చేసి నిగ్గు తేల్చాలన్నారు. నిధులు డ్రా చేసి ఏడాది గడిచిందని, పనులు చేయకుండా మోపిదేవి నుంచి బదిలీపై ఉయ్యూరు మండలానికి వెళ్లిన ప్రధానోపాధ్యాయుడిపై శాఖాపరమైన చర్యలు తీసుకోవాలని విద్యార్థుల తల్లిదండ్రులు కోరారు.



పాతమాజేరు, సుల్తానగరం, మత్రిపాలెం-నంగేగడ్డలో నాగపుట్టల వద్ద పాలు పోస్తున్న భక్తులు



ఘంటసాలలో..

కాపు కార్తీక వనసమారాధన వాయిదా

నాగాయలంక, అక్టోబరు 25 (ఆంధ్రజ్యోతి): టీటీడీ కల్యాణ మండపంలో ఈనెల 27న జరగాల్సిన కాపు కార్తీక వన సమారాధన కార్యక్రమాన్ని భారీ వర్షాల కారణంగా వాయిదా వేసినట్లు కాపు నేతలు భోగాది సోమశేఖర్, తోట శ్రీనివాసరావు తెలిపారు. మళ్లీ ఎప్పుడు నిర్వహించేదీ ప్రకటిస్తామని తెలిపారు.

భక్తిశ్రద్ధలతో నాగుల చవితి

మచిలీపట్నం టౌన్/చల్లపల్లి/అవనిగడ్డ రూరల్/నాగాయలంక/కోడూరు/పెడన రూరల్/ఘంటసాల, అక్టోబరు 25 (ఆంధ్రజ్యోతి): నాగుల చవితి పర్వదినాన్ని భక్తులు శనివారం భక్తిశ్రద్ధలతో జరుపుకొన్నారు. మచిలీపట్నం మండలం సుల్తానగరంలోని నాగేంద్రస్వామి దేవాలయం వద్ద, పతుల్లాబాద్‌లోని నాగేంద్రస్వామి పుట్ట వద్ద పెద్ద సంఖ్యలో భక్తులు పాలు పోశారు. పతుల్లాబాద్‌లో టీడీపీ కార్పొరేటర్ చిత్తజల్లు నాగరాము ఆధ్వర్యంలో నాగేంద్రస్వామి ఆలయం వద్ద వేడుకలు జరిపారు. బందరు మండలం కానూరులో పెద్ద సంఖ్యలో భక్తులు స్వామిని సందర్శించుకున్నారు. అనంతరం అన్నసమారాధన కార్యక్రమాన్ని జిల్లా తెలుగు రైతు అధ్యక్షుడు గోపు సత్యనారాయణ ప్రారంభించారు. చల్లపల్లి రాధానగర్‌లో 6వ నెంబరు కాలువగట్టున ఉన్న నాగేంద్రస్వామి ఆలయానికి భక్తులు పెద్ద సంఖ్యలో తరలివెళ్లి పుట్టలో పాలుపోశారు. పాతమాజేరు నాగేంద్రస్వామి పుట్ట వద్దకు భక్తులు బారులుతీరారు. నాదెళ్లవారిపాలెం, యార్లగడ్డ గ్రామాల్లో నాగపుట్టలో భక్తులు పాలుపోయగా, శివాలయాల ఆవరణలోని పుట్టల్లోనూ పాలుపోసి శివుడిని దర్శించుకుని పూజలు చేశారు. మోదుమూడిలోని పుట్ట వద్ద మోదుమూడి, రామచంద్రపురం గ్రామాల నుంచి తరలివచ్చిన భక్తులు నాగేంద్రస్వామికి ప్రత్యేక పూజలు, అభిషేకాలు చేశారు. మత్రిపాలెం- నంగేగడ్డలో ఉన్న శివనాగరాజస్వామి, నాగాయలంకలోని సుబ్రహ్మణ్యేశ్వరస్వామి ఆలయాలకు భక్తులు వేకువజాము నుంచే తరలివచ్చి ప్రత్యేక పూజలు చేశారు. అనంతరం నాగపుట్టలో పాలు పోసి నైవేద్యాలు సమర్పించారు. కోడూరు శివారు యర్రారెడ్డిపాలెం కాల్వ గట్టున ఉన్న నాగ పుట్ట వద్ద నాగుల చవితి వేడుకలు భక్తిశ్రద్ధలతో నిర్వహించారు. వేకువజాము నుంచే భక్తులు నాగపుట్టలో పాలుపోశారు. జింజేరు, కమలాపురం, చేవేంద్ర, కూడూరు, నడుపూరు, ఉప్పలకలవ గుంట పుల్లపాడు గ్రామాల్లోని పుట్టల వద్ద వేకువజాము నుంచే భక్తులు బారులు తీరారు. అన్నసమారాధన చేశారు. ఘంటసాలలోని సుబ్రహ్మణ్యేశ్వరస్వామి ఆలయంలో, పాపవినాశనం గొల్లపాలెం వద్ద ఉన్న నాగేంద్రుని ఆలయంలో నాగుల చవితి వేడుకలు ఘనంగా జరిగాయి.



కోడూరు శివారు యర్రారెడ్డిపాలెంలో నాగపుట్ట వద్ద పూజలు చేస్తున్న భక్తులు

మత్స్యకారులు వేటకు వెళ్లొద్దు

మచిలీపట్నం టౌన్, అక్టోబరు 25 (ఆంధ్రజ్యోతి): మొంథా తుఫాన్ హెచ్చరికల దృష్ట్యా బందరు మండలంలోని ప్రజలు అప్రమత్తంగా ఉండాలని, మత్స్యకారులు చేపల వేటకు వెళ్లొద్దని తహసీల్దార్ మధుసూదనరావు తెలిపారు. శనివారం తహసీల్దార్ మీడియాతో మాట్లాడారు. పెదపట్నం, తాళ్లపాలెం ప్రాంతాల్లో తుఫాన్ సహాయ కేంద్రాలు ఏర్పాటు చేశామన్నారు. ప్రజలు సురక్షిత ప్రాంతాల్లో ఉండాలన్నారు. అత్యవసర పరిస్థితుల్లో తప్ప ఇళ్ల నుంచి బయటకు రావద్దన్నారు. మచిలీపట్నం తహసీల్దార్ కార్యాలయంలో 91213 83251 నంబరుతో కంట్రోల్ రూమ్ ఏర్పాటు చేశామన్నారు. ఎవరికి ఏ ఇబ్బంది వచ్చినా వెంటనే తెలియజేయాలన్నారు.

ప్రజలు అప్రమత్తంగా ఉండాలి

చల్లపల్లి, అక్టోబరు 25 (ఆంధ్రజ్యోతి): జిల్లాలోని తీరప్రాంతాలు, తక్కువ ఎత్తుప్రాంతాల్లో ఈనెల 26వతేదీ నుంచి 29వ తేదీ వరకు భారీ నుంచి అతిభారీ వర్షాలు కురిసే అవకాశం ఉందని, ప్రజలందరూ అప్రమత్తంగా ఉండాలని తహసీల్దార్ డి.వనజాక్షి సూచించారు. ప్రజలు సురక్షిత ప్రదేశాల్లో ఉండి అత్యవసర పరిస్థితుల్లో తప్ప ఇళ్ల నుంచి బయటకు రావద్దని, మత్స్యకారులు వేటకు వెళ్లవద్దని తెలిపారు. రెవెన్యూ, పోలీసు, విపత్తు నిర్వహణశాఖలతో సమన్వయం చేసుకుని తహసీల్దార్ కార్యాలయంలో అత్యవసర బృందాలను సిద్ధంగా ఉంచామన్నారు. చల్లపల్లి తహసీల్దార్ కార్యాలయంలో 24 గంటలూ పనిచేసేలా కంట్రోల్ రూమ్ ఏర్పాటు చేసినట్లు వివరించారు. అత్యవసర సహాయం కోసం 99086 64610, 99124 24202 నెంబర్లకు ఫోన్ చేసి సంప్రదించాలని సూచించారు.

పంచాయతీ కార్యదర్శులు అందుబాటులో ఉండాలి

నాగాయలంక, అక్టోబరు 25(ఆంధ్రజ్యోతి): తుఫాన్ హెచ్చరికల నేపథ్యంలో పంచాయతీ కార్యదర్శులు అందరూ అందుబాటులో ఉండాలని ఎంపీడీవో కేఎం చంద్రశేఖర్ ఆదేశించారు. బ్లీచింగ్, శానిటేషన్ వంటి ముందు జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు. సొర్లగొంది బీసీ వసతిగృహంలోకి నీరు చేరకుండా తగిన జాగ్రత్తలు తీసుకోవాలని వార్డెన్‌ను ఆదేశించారు.

మండల పరిషత్ కార్యాలయంలో కంట్రోల్ రూం

పెడన రూరల్, అక్టోబరు 25 (ఆంధ్రజ్యోతి): తుఫాను కారణంగా పంచాయతీ కార్యదర్శులు అందుబాటులో ఉండాలని, మండల పరిషత్ కార్యాలయంలో కంట్రోల్ రూం ఏర్పాటు చేయాలని, ఎటువంటి ఆస్తి, ప్రాణ నష్టం జరుగకుండా ముందస్తు చర్యలు చేపట్టాలని ఎండీవో అరుణకుమారి సూచించారు. శనివారం ఆమె గ్రామాల్లో పర్యటించారు. ఇటీవల కురిసిన వర్షాలకు కమలాపురంలో ఉన్న పాఠశాల పడిపోయింది. కూడూరు, యంతి కాలని, చేవేంద్ర పాఠశాలల తరగతి గదుల్లో వర్షం కురుస్తోందని గుర్తించారు. వాటిని పడగొట్టాలని అధికారులను ఆదేశించారు.

రైతులు తగిన జాగ్రత్తలు తీసుకోవాలి

కోడూరు, అక్టోబరు 25 (ఆంధ్రజ్యోతి): భారీ వర్షాలు కురుస్తున్న నేపథ్యంలో వరి పంట సాగు చేస్తున్న రైతులు తగిన జాగ్రత్తలు తీసుకోవాలని మండల వ్యవసాయ అధికారి ఎం.శ్రీధర్ ఒక ప్రకటనలో తెలిపారు. ఈ-క్రాప్ చేయించుకోని వారు వెంటనే రైతు సేవా కేంద్రాలను సందర్శించి నమోదు చేసుకోవాలన్నారు. పొలంలో ముంపు నీటిని వీలైనంత త్వరగా బయటకు పంపించాలని, ఎకరానికి 30 కిలోలు యూరియా, 15 కిలోలు పొటాష్ ఎరువులను చల్లాలని సూచించారు. పాముపొడ తెగులు రావటానికి అవకాశం ఉంటుందని, నివారణకు ప్రొపికోనజోల్ 1 మి.లీ లేక వాలిడామైసిన్ 2 మి.లీ లేక హెక్సాకొనజోల్ 2 మి.లీ లీటరు నీటికి కలిపి దుబ్బుకు తగిలేలా 15 రోజుల వ్యవధిలో రెండుసార్లు పిచికారీ చేయాలన్నారు. వరిలో అగ్గితెగులు ఉధృతికి ప్రస్తుత వాతావరణం అనుకూలంగా ఉంటుందని నివారణకు లీటరు నీటికి ట్రైసైక్లాజోల్ 0.6గ్రా చొప్పున కలిపి పిచికారీ చేయాలని సూచించారు.

నీటమునిగిన వరిచేలు

పెడన రూరల్, అక్టోబరు 25 (ఆంధ్రజ్యోతి): అధిక వర్షాల కారణంగా మండలంలోని నందిగం, దిరిశవల్లి, ఉరివి, చోడవరం నడుపూరు అగ్రహారం గ్రామాల్లో వరి చేలు నీట మునిగాయి. మొంథా తుఫాన్ వస్తోందని వాతావరణ శాఖ ప్రకటించటంతో రైతులు మరింత ఆందోళన చెందుతున్నారు.

డ్రెయిన్ల పూడికతీత

మోపిదేవి, అక్టోబరు 25 (ఆంధ్రజ్యోతి): కె.కొత్తపాలెంలోని రాజాగారి కాలనీలో డ్రెయిన్ల పూడికతీత పనులను పంచాయతీ ఆధ్వర్యంలో చేపట్టారు. కె.కొత్తపాలెం నుంచి పాగోలు వెళ్లే రహదారి వెంబడి ఉన్న కాలనీలో నీరు, ముళ్లచెట్ల తొలగింపు పనులు చేపట్టారు. సర్పంచ్ కొక్కిలిగడ్డ మాధవి, కార్యదర్శి చంద్రశేఖర్‌రావు, మండల పరిషత్ కో-ఆప్షన్ సభ్యుడు చందన రంగారావు పర్యవేక్షించారు.

వాలీబాల్ రాష్ట్ర పోటీలకు
పులిగడ్డ గురుకుల విద్యార్థి

అవనిగడ్డ రూరల్, అక్టోబరు 25 (ఆంధ్రజ్యోతి): వాలీబాల్ రాష్ట్రస్థాయి పోటీలకు పులిగడ్డ గురుకుల విద్యాలయం విద్యార్థి జి.మోహన్ సంజయ్ ఎంపికైనట్లు ప్రిన్సిపాల్ కనపర్తి జాన్, పీఈటీ వీరకుమార్ తెలిపారు. శనివారం వారు విలేకరులతో మాట్లాడారు. గుడివాడలో నిర్వహించిన జిల్లాస్థాయి అండర్-17 పోటీల్లో ప్రతిభ కనబర్చిన సంజయ్ రాష్ట్ర జట్టులో స్థానం సాధించినట్లు తెలిపారు. త్వరలో పశ్చిమ గోదావరి జిల్లా కొవ్వూరులో జరిగే పోటీల్లో ఆయన పాల్గొంటాడని తెలిపారు. మోహన్ సంజయ్‌ను అభినందించారు.

గురుకుల విద్యార్థులపై నిరంతర పర్యవేక్షణ తప్పనిసరి

మోపిదేవి, అక్టోబరు 25 (ఆంధ్రజ్యోతి): గురుకుల పాఠశాలల్లో ఉంటున్న విద్యార్థులను నిరంతరం పర్యవేక్షిస్తూ అప్రమత్తంగా ఉండాలని ఉపాధ్యాయులకు బీసీ సంక్షేమశాఖ ప్రిన్సిపల్ సెక్రటరీ ఎస్.సత్యనారాయణ సూచించారు. శనివారం మోపిదేవిలోని బీసీ బాలుర గురుకుల పాఠశాలను ఆయన సందర్శించి తనిఖీ చేశారు. తరగతి గదులు, మరుగుదొడ్లు, భోజనశాల, మంచినీటి వసతులను పరిశీలించారు. విద్యార్థులకందిస్తున్న భోజనాన్ని పరిశీలించి తిని రుచి చూశారు. మెనూ ప్రకారం ఆహారం విద్యార్థులకు అందించాలని ఉపాధ్యాయులకు సూచించారు. వర్షాకాలంలో పాఠశాల ఆవరణ శుభ్రంగా ఉంచలని, విద్యార్థుల ఆరోగ్యం పట్ల అప్రమత్తంగా ఉండాలని ఆదేశించారు. విద్యార్థులకు పూర్తిస్థాయి వైద్యపరీక్షలు నిర్వహించాల్సిన బాధ్యత ఉపాధ్యాయులపై ఉందన్నారు. విద్యార్థుల పట్ల పర్యవేక్షణ లేకపోతే శాఖాపరంగా చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. బోధన, బోధనేతర సిబ్బందితో సమావేశమై పలు సూచనలు చేశారు. ప్రిన్సిపాల్ వీర రవి, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.



మోపిదేవి బీసీ గురుకుల పాఠశాలలో విద్యార్థులకు అందిస్తున్న భోజనం రుచి చూస్తున్న బీసీ సంక్షేమ శాఖ ప్రిన్సిపల్ సెక్రటరీ సత్యనారాయణ

సుబ్బారాయుడికి ప్రత్యేక పూజలు

బీసీ సంక్షేమశాఖ ప్రిన్సిపల్ సెక్రటరీ సత్యనారాయణ సుబ్రహ్మణ్యేశ్వరస్వామిని దర్శించుకున్నారు. నాగపుట్టలో పాలుపోసి స్వామిని దర్శించుకుని విశేష పూజలు చేశారు. ఆలయ ఈవో శ్రీరామవరప్రసాదరావు స్వామి చిత్రపటం, ప్రసాదాలను ఆయనకు అందించారు.

స్థానిక సంస్థల ఎన్నికల్లో గెలుపే ధ్యేయంగా పనిచేద్దాం



జనసేన నియోజకవర్గ సమావేశంలో మాట్లాడుతున్న ఎమ్మెల్యే మండలి బుద్ధప్రసాద్

అవనిగడ్డ, అక్టోబరు 25 (ఆంధ్రజ్యోతి): స్థానిక సంస్థల ఎన్నికల్లో గెలుపే ధ్యేయంగా పనిచేద్దామని, అందుకోసం జనసేన శ్రేణులు సిద్ధమవ్వాలని ఎమ్మెల్యే మండలి బుద్ధప్రసాద్ పిలుపునిచ్చారు. శనివారం గాంధీక్షేత్రంలో జనసేన నియోజకవర్గ స్థాయి సమావేశం నిర్వహించారు. గ్రామాల్లో జనసేనకు పట్టున్న నాయకత్వం రూపొందాలని సూచించారు. కూటమి ఐక్యతకు అధినేత, డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్ మార్గదర్శకాలకు అనుగుణంగా ముందుకు సాగాలని పిలుపునిచ్చారు. నాయకులు మండలి వెంకట్రామ్, జనసేన నేతలు మత్తి వెంకటేశ్వరరావు, రాయపూడి వేణుగోపాలరావు, బచ్చు వెంకటనాథ్ ప్రసాద్, లంకే యుగంధర్, తోట కనకదుర్గ, రాజనాల వీరబాబు, పూషడపు రత్నగోపాల్, మర్రె గంగయ్య, కొండవీటి సునీత, కార్యకర్తలు పాల్గొన్నారు

గృహనిర్మాణాలు వేగవంతం చేయాలి

అవనిగడ్డ: నియోజకవర్గంలో గృహనిర్మాణాలను వేగవంతం చేయాలని ఎమ్మెల్యే మండలి బుద్ధప్రసాద్ అధికారులను ఆదేశించారు. శనివారం ఎమ్మెల్యే కార్యాలయంలో గృహనిర్మాణ శాఖ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్, అవనిగడ్డ ఇన్‌చార్జ్ డీఈఈ ఎస్.వెంకట్రావులు ఎమ్మెల్యేను కలిసి నియోజకవర్గంలో గృహనిర్మాణశాఖ ఆధ్వర్యంలో జరుగుతున్న పనులను వివరించారు. ఆరు మండలాల్లో స్థలాలు కలిగి గృహాలు నిర్మించుకునేందుకు సిద్ధంగా ఉన్న 2198 మందిని గుర్తించామని తెలిపారు. వీరంతా నవంబరు 5వ తేదీలోపు తమ గ్రామ సచివాలయాల్లో ఇంజనీరింగ్ అసిస్టెంట్ల ద్వారా ఆవాస్ ప్లస్ యాప్‌లో వివరాలు నమోదు చేసుకోవాల్సి ఉందని ఎమ్మెల్యేకు ఈఈ తెలిపారు.



పూర్ణాహుతిలో ద్రవ్యాలు సమర్పిస్తున్న ఎంపీ వల్లభనేని బాలశౌరి

వైభవంగా వేంకటేశ్వరస్వామి
ఆలయ వార్షికోత్సవం

చల్లపల్లి, అక్టోబరు 25 (ఆంధ్రజ్యోతి): మంగళాపురం శ్రీనగర్ కాలనీ అంబేద్కర్ నగర్‌లోని శ్రీప్రసన్న వేంకటేశ్వరస్వామి ఆలయ నాల్గవ వార్షికోత్సవం శనివారం అంగరంగ వైభవంగా నిర్వహించారు. ఎంపీ వల్లభనేని బాలశౌరి వార్షికోత్సవ కార్యక్రమంలో పాల్గొని పూర్ణాహుతిలో ద్రవ్యాలు సమర్పించారు. చల్లపల్లి డీసీ చైర్మన్ నిడమానూరి దిలీప్‌కుమార్, సొసైటీ చెర్మన్ పరుచూరి వెంకటేశ్వరరావు, కూటమి నేతలు పరుచూరి కమలాకరరావు, ముచ్చు సుబ్రహ్మణ్యం, పేరం నాంచారయ్య, తూము తాతయ్య, ఆలయ ధర్మకర్త తూము కృష్ణమోహనరావు, కమిటీ అధ్యక్షుడు తూము వెంకటేశ్వరరావు పాల్గొన్నారు.

పర్యావరణ పరిరక్షణపై
అవగాహన పెంపొందించాలి

మచిలీపట్నం టౌన్, అక్టోబరు 25 (ఆంధ్రజ్యోతి): పర్యావరణ పరిరక్షణపై విద్యార్థి దశ నుంచి అవగాహన పెంపొందించాలని కేంద్రీయ విద్యాలయం ఇన్‌చార్జి ప్రిన్సిపాల్ జాలాది సత్యనారాయణ అన్నారు. మచిలీపట్నం పీఎం కేంద్రీయ విద్యాలయంలో శనివారం విద్యార్థులు పాత పుస్తకాలు, పనికిరాని పేపర్లు సేకరించారు. మొక్కలు నాటారు. సైక్లింగ్ చేశారు. అత్యధికంగా 26 కిలోల పాత పుస్తకాలను అందించిన విద్యార్థిని కె.ముగికి ప్రథమ బహుమతి అందజేశారు. ఐటీసీ ప్రతినిధి బి.రాజు, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

కళాంజలి హైస్కూల్
నూతన భవనం ప్రారంభం

పెడన, అక్టోబరు 25 (ఆంధ్రజ్యోతి): పట్టణంలోని కళాంజలి హైస్కూల్ నూతన భవనాన్ని ఎమ్మెల్యే కాగిత కృష్ణప్రసాద్ ప్రారంభించారు. ప్రిన్సిపాల్ కోలవెన్ను దిలీప్‌కుమార్, ప్రసన్నలక్ష్మి, ఎంఈవో ఎన్. సలోమి, అప్సా జిల్లా అధ్యక్షుడు అనుముకొండ గౌరీప్రసాద్, టీడీపీ పట్టణ అధ్యక్షుడు యక్కల శ్యామలయ్య, మునిసిపల్ మాజీ వైస్ చైర్మన్ అబ్దుల్ ఖయ్యూం, కౌన్సిలర్ మట్టా శివపావని, పట్టణ బీజేపీ కార్యదర్శి కొల్లూరి రాధాకృష్ణ, అప్సా నాయకుడు అజ్మతుల్లాఖాన్ పాల్గొన్నారు.



భవనాన్ని ప్రారంభిస్తున్న ఎమ్మెల్యే కాగిత కృష్ణప్రసాద్



పాస్టర్ ప్రేమ్‌రాజ్ కుటుంబసభ్యులకు రూ.లక్ష అందిస్తున్న డీసీఎంఎస్ చైర్మన్ బండి రామకృష్ణ, ఐపీసీ కరుణకుమార్

ఆర్థిక సాయం అందజేత

మచిలీపట్నం టౌన్, అక్టోబరు 25 (ఆంధ్రజ్యోతి): బుద్దాలపాలెం గ్రామానికి చెందిన పాస్టర్ ప్రేమ్‌రాజ్ రోడ్డు ప్రమాదంలో మృతి చెందగా, కుటుంబ సభ్యులకు శనివారం డీసీఎంఎస్ చైర్మన్ బండి రామకృష్ణ, టీడీపీ రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శి ఐపీసీ కరుణకుమార్ రూ.లక్ష సాయం అందించారు. బుద్దాలపాలెం వెళ్లి పాస్టర్ భార్య పావని, కుమారుడు అభిషేక్, కుమార్తె హర్షిణిని పరామర్శించారు. ఇంటర్ చదువుతున్న అభిషేక్, 10వ తరగతి చదువుతున్న హర్షిణికి చదువు కొనసాగించేందుకు సాయం అందిస్తామని బండి రామకృష్ణ హామీ ఇచ్చారు.